**లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసు**

కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ప్రభుత్వ అధికారులపై దాడి కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. ఆయనకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గత నెలలో, ప్రజాభిప్రాయసేకరణ కోసం లగచర్ల గ్రామానికి వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై రైతులు తిరగబడడం తెలిసిందే.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**తనపై కేసు నమోదు కావడంపై కేటీఆర్ స్పందన**

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు కావడం ఇటు తెలంగాణతో పాటు అటు ఏపీలో కూడా చర్చనీయాంశంగా మారింది. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో కేటీఆర్ ను ఏ1గా చేర్చారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

సూర్యాపేట | శుక్రవారం | 20-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 312 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తెచ్చిన అప్పుల కంటే కట్టిన చెల్లింపులే ఎక్కువ...

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు
- అప్పులపై హరీష్రావు అనేక ఆరోపణలు
- బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు



హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెపుతాం)తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక 'చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు.మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు... సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు... అప్పులపై హరీష్రవు అనేక ఆరోపణలు చేశారన్నారు.తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు... అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ.8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం. తెచ్చిన అప్పుల కంటే... కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు.

## ఇప్పటికే అడుగుతున్నాం... తప్పు జరిగిందని నిరూపించగలరా?

### ఫార్ములా ఈ-కార్ రేసింగ్ ఈవెంట్ లో అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు..

- తెలంగాణ భవన్ లో కేటీఆర్ ప్రెస్ మీట్
- నేను ఏ తప్పు చేయలేదు... భయపడే ప్రసక్తేలేదు

- ఏదో కుంభ కోణం జరిగిందని లీకులు ఇస్తున్నారు
- క్రెడిట్ పొందేందుకు బీజేపీ కూడా ప్రయత్నించింది
- దీనిపై సభలో చర్చ జరపాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెపుతాం)ఫార్ములా ఈ-కార్ రేసింగ్ ఈవెంట్ లో నిధుల దుర్వినియోగం జరిగిందంటూ తనపై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో...**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏదో కుంభ కోణం జరిగిందని లీకులు ఇస్తున్నారని, దమ్ముంటే కార్ రేసింగ్ అంశంపై చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. 2023 ఫిబ్రవరిలో నిర్వహించిన ఈ రేసుకు ఎంతోమంది ప్రముఖులు హాజరయ్యారని వివరించారు. కార్ రేసింగ్ ఈవెంట్ క్రెడిట్ పొందేందుకు బీజేపీ కూడా ప్రయత్నించిందని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రం సహకారంతోనే రేసింగ్ ఈవెంట్ సాధ్యమైందని కిషన్ రెడ్డి చెప్పుకున్నారని, ఈ కార్ రేసింగ్ ను ముంబైలో జరపాలని నితిన్ గడ్కరీ ప్రయత్నించారని వివరించారు. దేశంలోని చాలామంది ప్రముఖులు నాడు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కార్ రేసింగ్ ను ప్రశంసించారని తెలిపారు. దీనిపై సభలో చర్చ జరపాలని తాము డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం నుంచి స్పందన లేదని అన్నారు. ఇప్పటికే అడుగుతున్నాం... తప్పు జరిగిందని నిరూపించగలరా? అని మరోసారి సవాల్ విసిరారు. ఇందులో ఏమీ లేదని ప్రభుత్వానికి కూడా తెలుసని, ఎలాంటి అక్రమాలు జరగకపోయినా శాడిస్ట్ మెంటాలిటీతోనే కేసులు పెట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర ప్రతిష్ఠ సర్వనాశనం అవుతుందని, హైదరాబాద్ లో ఈవెంట్లు జరపడానికి ఇంకెవరూ ముందుకురారని ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ నిర్వహించాం. నేను ఏ తప్పు చేయలేదు... భయపడే ప్రసక్తేలేదు. న్యాయపరంగా ఏంచేయాలో అదే చేస్తాం. ఈ వ్యవహారంలో గవర్నర్ కు ఎలాంటి ఉద్దేశాలు ఆపాదించాలనుకోవడంలేదు. గవర్నర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయో నాకు తెలియదు. దొంగమాటలు చెప్పి ఆయనను ఒప్పించారేమో! కానీ, ప్రభుత్వం అనేక అంశాలను దాచిపెడుతూ వస్తోంది. హెచ్ఎండీఏ నుంచి రూ.55 కోట్లు తీసుకున్నట్టు ఈవెంట్ నిర్వాహకులు చెబుతున్నారు.లైసెన్స్ ఫీజు రూ.74 లక్షలు వాపసు పంపుతూ ఎఫ్ఎంఎస్ఏ వర్గాలు లేఖ రాశాయి.



## కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోంది..

### బీఆర్ఎస్ను మించి అప్పులు

హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు చేసిన అప్పులు, తప్పిదాల ఫలితంగా రాష్ట్రం ఏ విధంగా దివాళా తీసిందో శాసనసభ సాక్షిగా ఈరోజు బయటపడిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.6 లక్షల 71 వేల 756 కోట్లు అప్పు చేసినట్లు ప్రభుత్వమే ప్రకటించింది. అదే సమయంలో ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1 లక్షా 27 వేల కోట్లకుపైగా అప్పులు చేసినట్లు కూడా అసెంబ్లీ సాక్షిగా వెల్లడైందన్నారు. ఈ రెండు పార్టీలను గెలిపించి అధికారం కట్టబెట్టిన పాపానికి రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారు.. ప్రజల చేతికి చిప్ప అందించారని బండి సంజయ్ ఆరోపించారు.

## కేటీఆర్ పై అన్యాయంగా కేసు నమోదు చేశారు

- గత ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్
- నిధుల దుర్వినియోగం జరిగిందంటున్న రేవంత్ సర్కారు
- కేసు నమోదు చేసిన ఏసీబీ... ఏ1గా కేటీఆర్
- దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలన్న హరీశ్ రావు



ఫార్ములా ఈ-కార్ రేసింగ్ ఈవెంట్ సందర్భంగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. తాజాగా, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడారు. కేటీఆర్ పై కేసు నమోదు చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రం కోసం మంచి పనులు చేస్తే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "రేవంత్ రెడ్డి గానీ, ఈ ప్రభుత్వం గానీ మేమేదైనా ప్రశ్నిస్తే... మమ్మల్ని దబాయించడం, ఎంక్వైరీ పేరిట అక్రమ కేసులు పెట్టడం... ఇదే కదా మీరు చేసేది" అంటూ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుల్గాంలో భారీ ఎన్కౌంటర్..

### ఐదుగురు ఉగ్రవాదుల హతం



డిసెంబర్19,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్లోని కుల్గాంలో ఈ ఉదయం జరిగిన భారీ ఎన్కౌంటర్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అనంతరం వారిని గుర్తిస్తామని ఆర్మీ అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్లోని కుల్గాంలోని ఓ ఇంట్లో నలుగురైదుగురు ఉగ్రవాదులు తలదాచుకున్నట్టు సమాచారం అందుకున్న జమ్మూకశ్మీర్ పోలీసులు, ఆర్మీ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. బయటకు వచ్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఎదురుకాల్పులు ప్రారంభించారు. కాల్పులు ఆగిన తర్వాత చూస్తే ఐదుగురు ఉగ్రవాదుల మృతదేహాలు కనిపించాయి. ఈ ఏడాది కుల్గాంలో జరిగిన రెండో అతిపెద్ద ఎన్కౌంటర్ ఇదేనని అధికారులు తెలిపారు. జులై 8న ఇక్కడ జరిగిన రెండు వేర్వేరు ఎన్కౌంటర్లలో ఆరుగురు మిలిటెంట్లు హతమవగా ఇద్దరు సైనికులు అమరులయ్యారు.



## బీజేపీ ఎంపీలు నన్ను నెట్టేశారు..

### నాకు గాయమైంది: లోక్ సభ స్పీకర్ కు ఖర్గే లేఖ

న్యూఢీల్లీ,డిసెంబర్19,(నిజంచెపుతాం) అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు విపక్షాలను ఆగ్రహావేశాలకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో, నేడు పార్లమెంటు ప్రాంగణం రణరంగాన్ని తలపించింది. ఎన్డీయే, ఇండియా కూటమి పక్షాల ఎంపీల మధ్య తోపులాట జరగ్గా... బీజేపీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేశ్ రాజ్ పుత్ గాయపడ్డారు. వీరిలో ప్రతాప్ చంద్ర సారంగికి తలకు లోతైన గాయం కావడంతో వైద్యులు కుట్లు వేశారు. ఈ ఇద్దరు ఎంపీలకు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స అందించారు. ఈ క్రమంలో, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.

## యువతకు ఉద్యోగాలే లక్ష్యం...



- మూడు ప్రధాన సంస్థలతో సీడాప్ అవగాహన ఒప్పందాలు
- నారా లోకేశ్ నివాసంలో కీలక ఒప్పందాలు
- ఉద్యోగాల కల్పనకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్న లోకేశ్

అమరావతి,డిసెంబర్19,(నిజం చెపుతాం) రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) 3 ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఒప్పందాలు జరిగాయి. 2 కామ్స్ గ్రూప్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సెంచూరియన్ సంస్థలతో ఈ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్, స్వయం ఉపాధి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, అదనపు ఆదాయం కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో యువతకు రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు సీడాప్ పెద్దఎత్తున స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.



## బాలుడు శ్రీతేజ్ ను ఆసుపత్రిలో పరామర్శించిన దర్శకుడు సుకుమార్

హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెపుతాం) పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ఇప్పటికీ చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఆ బాలుడి మెదడుకు డ్యామేజి జరిగిందని వైద్యులు చెబుతున్నారని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల వెల్లడించారు. ఈ నేపథ్యంలో, పుష్ప-2 దర్శకుడు సుకుమార్ నేడు బాలుడు శ్రీతేజ్ చికిత్స పొందుతున్న బేగంపేట కిమ్స్ ఆసుపత్రికి వచ్చారు.బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు..సుకుమార్ కిమ్స్ డాక్టర్లతో కూడా మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్యంపై ఆరా తీసినట్టు తెలుస్తోంది.




## బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం

- రాగల 12 గంటల్లో వాయవ్య దిశగా పయనం
- ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు వచ్చే అవకాశం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న ఏపీఎస్డీఎంఏ

# కొరివి కృష్ణస్వామి ఆశయ సాధన తో బహుజన బీసీ రాజ్యాధికారం



మిర్యాలగూడ, డిసెంబర్ 19(నిజం న్యూస్)నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 57వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో-కన్వీనర్‌లైన దాశరాజు జయరాజ్, చేగొండి మురళీ యాదవ్, మరియు దళిత సంఘాల నాయకుడు డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జీవితం, స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఆయన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి, హైదరాబాద్ తొలి మేయర్‌గా సాధించిన విజయాలను నాయకులు ప్రస్తావించారు. బీసీలంతా ఐక్యంగా పోరాడి రాజకీయ అధికారాన్ని సాధించాలనే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ రాజు, జ్వాలా ఈశ్వర చారి, పున్న రాములు, చావల వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, ఇతర బీసీ సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి




మిర్యాలగూడ డిసెంబర్ 19 (నిజం న్యూస్) కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్,అంబేద్కర్ అని ప్రతీసారి అనే బదులు దేవుని గురించి మాట్లాడుకుంటే ఏడు జన్మల పుణ్యఫలం దక్కుతుందని కించపరిచే విధంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ ఓయూ లోని న్యాయ కళాశాల వద్ద నిరసన తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్రమంత్రి అమిత్ షాను తక్షణం కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని అన్నారు.ఈ దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి,భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించి,కుల,మతాల అసమానతలను చీల్చి చెండాడి తన జీవితాన్నే త్యాగం చేసిన మహానుభావున్ని అలా అనడం దుర్మార్గం.అమిత్ షా వేంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని దళిత, బహుజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వలిగొండ నరసింహ, దర్శన్, విజయ్ నాయక్ వే దాంత లోకేష్ పాపారావు అరుణ్ ఆంజనేయులు రవి మహేశ్ శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ ముట్టడికి ముందస్తు అరెస్టులు




మిర్యాలగూడ డిసెంబర్ 19 (నిజం న్యూస్) ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని కట్టడి చేయడానికి వాడపల్లి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్, బైరం బాల గురవయ్య, పళ్ళ సుదర్శన్, బైరం శ్యామ్ సుందర్, బైరం సైదులు తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటనపై మాల మహానాడు సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. “వర్గీకరణ వద్దు, ముద్దు కలిసే ఉండాలి. వర్గీకరణ కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో మాలల శక్తిని చూపిస్తాం,” అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం చేపట్టిన ముందస్తు అరెస్టులు నిరంకుశ విధానానికి నిదర్శనమని మాల మహానాడు నాయకులు ఆరోపిస్తున్నారు. “జై మాల, జై జై మాల, జై భీమ్” నినాదాలతో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

# జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి



## - బొబ్బిళ్ళ మురళి గురు స్వామి

చౌటుప్పల్ డిసెంబర్ 19(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా ఆలయానికి ఆహ్వానించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.అయ్యప్ప దేవాలయ గురు స్వాములు ఆయనను ఘనంగా శాలువులతో సత్కరించారు.ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురు స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తూర్పాటి శంకర్ గురు స్వామి మరియు గురు స్వాములు చింతల సాయిలు,అంతటి రాము గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,సుక్క సుదర్శన్,కందుల వెంకటేశం గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# టాలెంట్ ఐకాన్ అవార్డ్స్







## -డాక్టర్ మూసా అలీ ఖాన్‌కు ప్రత్యేక సన్మానం

మిర్యాలగూడ డిసెంబర్ 19 (నిజం న్యూస్)విజయవాడలో టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇమాన్యుయేల్ ఆధ్వర్యంలో ప్రముఖులు, కళాకారులు, సామాజిక సేవకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా అలీ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీమతి బి. రాధికా రావు (అడ్వకేట్, ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ %డ% సోషల్ యాక్టివిస్టు), అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గాజుల శ్రీదేవి విజయవాడ, ఇతర ప్రముఖులు టాలెంట్ ఐకాన్ అవార్డులను అందుకున్నారు. వీరికి అవార్డులను ఇమాన్యుయేల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మూసా అలీ ఖాన్ చిన్న పిల్లలు నుండి వృద్ధుల వరకు సెల్‌ఫోన్లకు ఆడిక్ట్ అవుతున్నారనీ, దీనివల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటలు, పాటలు, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలను చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ మూసా అలీ ఖాన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# క్లాక్ టవర్ సెంటర్లో ఆమరణ నిరాహార దీక్ష




మిర్యాలగూడ డిసెంబర్ 19 (నిజం న్యూస్) నల్లగొండ జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజల సమస్యలపై పోరాటానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మహారాజ్ ఆధ్వర్యంలో తేది 20-12-2024 ఉదయం 11:00 గంటలకు పూలే విగ్రహం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు పార్టీ ప్రకటించింది.

విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై ఐదు ప్రధాన డిమాండ్లు:

1. పేద, మధ్య తరగతి వర్గాలకు ఆర్థిక న్యాయం.
2. విద్య, వైద్యానికి సమాన అవకాశాలు.
3. ఉపాధి కల్పనకు ప్రత్యేక కార్యచరణ.
4. భూములకై పేదలకు హక్కులు.
5. ఇళ్లను అందరికీ లభ్యమయ్యేలా చేయడం.

బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజాస్వామ్య సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామ్య ప్రేమికులు ఈ పోరాటానికి మద్దతు తెలపాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ దీక్ష ద్వారా ప్రజల హక్కుల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.మద్దతు కోసం:ధర్మ సమాజ్ పార్టీజిల్లా కన్వీనర్ శ్రీనివాస్ఫోన్: 9014061892స్థానం:క్లాక్ టవర్ సెంటర్, పూలే విగ్రహం, నల్లగొండ.సమయం:ఉదయం 11:00 గంటలు, తేది 20-12-2024.

# రాష్ట్ర స్థాయిలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## - సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేత..



మోటకొండూరు: డిసెంబర్ 19(నిజం చెపుతాం)గ్రామపంచాయతీ కార్మికులు ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మెలో పాల్గొంటామని మోటకొండూరు మండల ఎంపీడీవో ఇందిరా ఎంపీఓ చంద్రశేఖర్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలోగ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగాఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27 28 తేదీలలో జరిగే టోకెన్ సమ్మెలో కార్మికులంతా పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు జిపి సంఘం గౌరవ అధ్యక్షులు గోసంగి పరమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు.గ్రామాలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు డంపింగ్ యార్డ్ హరితహారం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు డ్రైవర్లు ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారిగా పనులు చేస్తున్నామని గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటి వ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మంది జనాభా కు ఒక కార్మికుడు చొప్పున 36, వేలు ఐదు మందిని ఖరారు చేసి ఆన్లైన్లో పేర్లను పొందుపరిచారు గడిచిన 15 సంవత్సరాలు కాలంలో గ్రామపంచాయతీలో విస్తరణతో పాటు గ్రామాలలో పారిశుద్ధ అవసరాలు పెరగడంతో సుమారు 13500 మందిని అదనంగా నియమించారని ఆన్లైన్లో కార్మికుల పేర్లను నమోదు చేయకపోవడంతో వేతనాలు నిర్వహించిన దానికంటే తక్కువ చెల్లిస్తున్నారని 2023 ప్రభుత్వ అధికారుల సేకరించిన లెక్కల కెప్రకారం రాష్ట్రంలో 55000 మంది పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం అమలు చేయక ప్రభుత్వం కార్మికుల తోటి వెట్టిచాకిరి చేయించుకుంటుందని విమర్శించారుగ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలనిఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలని పంచాయతీల అవసరాల ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారుటోకెన్ సమ్మె చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే 2025 జనవరి 4వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకు వెళు న్నట్టు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్ బైరపాక సర్వయ్యఆడెపు ఇస్తారిపంగ రాములు గంధ మల్ల నరసింహపల్లె మనమ్మ పానుగంటి లక్ష్మీనరసింహబొట్ల మైసయ్య వంగపల్లి బాబు బోగారం బిక్షపతి లలిత అరుణ యాదమ్మ ఎల్లమ్మ యాదయ్య రాములు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



చౌటుప్పల్ డిసెంబర్ 19(నిజంచెపుతాం ): బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ చౌటుప్పల్ మండలం కార్యదర్శి చింతల ఎల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలోని 69,70,71వ బూతులకు గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు.69వ బూత్ అధ్యక్షులుగా బందారు శివ, కార్యదర్శిగా పొంతల మాణిక్యరావు,70వ బూత్ అధ్యక్షులుగా జొన్నగంటి సురేందర్ రెడ్డి,కార్యదర్శిగా కంచర్ల రవికాంత్ రెడ్డి,71 వ బూత్ అధ్యక్షులుగా పక్కీరు ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శిగా ఎల్లంకి వంశీ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన బూత్ కమిటీలను మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, కైరంకొండ అశోక్,ఉబ్బు బిక్షపతి,మండల కార్యదర్శి చింతల ఎల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటీసీ ఈడ్దుల ఐలయ్య యాదవ్ లు సన్మానించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎల్లంకి శివ, ఈడుదుల శివ, అమరేందర్ రెడ్డి, సిలువేరు భాస్కర్, మన్నే అఖిల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన నమిల కేదారి గౌడ్



రాజాపేట,డిసెంబర్19 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రానికి చెందిన సట్టు పెద్ద బాలయ్య మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్ పరామర్శించి. 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్టు తిరుమలేష్, సిద్దులు,అవినాష్, రమేష్ గౌడ్, ప్రశాంత్, మహేష్,సత్తయ్య, కరుణాకర్, చింటూ, భరత్, శ్రీను, భాను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

## -దరఖాస్తుదారుల వివరాలు పరిశీలిస్తున్న 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి



మిర్యాలగూడ డిసెంబర్ 19 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు సంతోష్ నగర్ కాలనీవాసులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గత ఏడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల లిస్టును పరిశీలించేందుకు బుధవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో, వార్డ్ ఆఫీసర్ సతీష్, మరియు కాలనీవాసులు మామిడాల సుదర్శన్, గంజి లక్ష్మి, జయమ్మ, దుర్గ, నాగలక్ష్మి, రమ్య, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఓరుగంటి శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సర్వేలో, అర్హుల జాబితాను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది.పార్టీ నేత గోదాల జానకిరామ్ రెడ్డి:”కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల ద్వారా పేదలకు రక్షణ ఇవ్వడం, అందరికీ ఇళ్ల కల్పన చేసేది మా లక్ష్యం. ఇలాంటి సర్వేలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాం.”

# మాల మహానాడు నాయకుల అక్రమ అరెస్టు




వలిగొండ డిసెంబర్ 19 (నిజం చెపుతాం) మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి వలిగొండ మండల మాల మహానాడు నాయకులను గురువారం తెల్లవారుజామున ఇండ్లలోకి వచ్చి అక్రమ అరెస్టు చేసి వలిగొండ స్టేషన్ కి తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా మాల మహానాడు వలిగొండ మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టుల వలన ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఓట్లతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ లు ఉన్నారు.

# కబడ్డీ క్రీడలను ప్రారంభించిన గోంగిడి మహేందర్ రెడ్డి



ఆలేరు డిసెంబర్ 19 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 50వ జూనియర్స్ (బాల బాలికల) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపికలు జరిగాయి.యాదాద్రి భువనగిరి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడలకు జిల్లా నలుమూలల నుండి 256 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఇట్టి క్రీడలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కబడ్డీ క్రీడాకారులకు మంచి అవకాశాలు వస్తాయని దానికైన నేను సహకరిస్తానని తెలియజేశారు.ఇట్టి క్రీడలలో సెలెక్ట్ అయిన బాలికల జిల్లా జట్టు డిసెంబర్ 22వ తేదీన నుండి 25వ తేదీన వరకు అకింపేట బాలికల స్పోర్ట్స్ హాస్టల్లో జరుగు రాష్ట్ర క్రీడల్లో పాల్గొంటారనీ కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య తెలిపారు.బాలుర జట్టు డిసెంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు జనగామలో జరుగు రాష్ట్ర కబడ్డి పోటీలలో పాల్గొంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,కోశాధికారి గంధమల్ల కుమార్,సహాయ కార్యదర్శి చిందం విజయ్ కుమార్,పూలచంద్ర కుమార్,జిత్తు నరేష్,యాట సందీప్,వ్యాయామ ఉపాధ్యాయులు రమణ,రజని మరియు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అమిత్ షా హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలి



వలిగొండ డిసెంబర్ 19 (నిజం చెపుతాం) పార్లమెంటు సాక్షిగా హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచినందుకు నిరసనగా మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి అంబేద్కర్ నే అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, నీలం నరేందర్, సల్వాద్రి నరసింహ, చిరంజీవి, ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలను అక్రమ అరెస్టులను మాల మహానాడు నాయకులు ఖండిస్తున్నాము

హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన , నేడు అసెంబ్లీ ముట్టడికి ముందస్తు అనగా తెల్లవారుజామున అరెస్ట్ చేయడం జరిగింది హైదరాబాద్ బయలుదేరిన మాల మహానాడు రాష్ట్రం జిల్లా నియోజకవర్గ నాయకులను అధ్యక్షులును పట్టణం నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు నియోజకవర్గ వ్యాప్తంగా 16 తుఫాన్లలో బయలుదేరిన నియోజవర్గ మాల మహానాడు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు.. మాట్లాడుతూ పార్లమెంట్ చట్టం ద్వారా చేస్తూ సుప్రీంకోర్టు చెప్పిన శాస్త్రీయబద్ధమైన కుల గణన లో భాగంగా ఇంప్రాక్టికల్ డేటా ద్వారా చేయాలని కోరారు ఎన్ని అరెస్టులు జరిగిన మాలల కోసం, మాలల హక్కుల కోసం ఉద్యమం ఆగదని ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు అన్నారు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఇట్టి మల్ల శీను, ఇట్టి మల్ల బెంజిమెన్ జిల్లా కో కన్వీనర్ గొట్టిముక్కల రాములు, కోల్లపూడి దయాకర్, దాసరి పున్నయ్య, పెద్ద మాలలు, కోల్లపూడి కళ్యాణ్, సప్పిడి సైదులు, సప్పిడి సావిత్రి, దాసరి రాములు, దాసరి నరేందర్, మండల అధ్యక్షుడు కామల్ల రాజా, పాశం కోటమ్మ, పాలడుగు రాజు, పాశం రాము, బొలెద్దు అరుణ్, ఉదరి రంజిత్, గొబ్బె రాము,మాడుగుల దశరథ్, బండి భాస్కర్, బొల్లెద్దు అంబేద్కర్,లింగాల అనిల్, బొప్పన్ రమేష్,రామాల అశోక్, పాశం నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గురుకులంలో బోధన సిబ్బందికి ఆహ్వానం

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 19 నిజం చెపుతాం తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల కళాశాల యందు బోధన సిబ్బందిగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు దీనిలో జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ ఒకటి ఇంగ్లీష్ పిజిటి 1 మ్యాథ్స్ టిజిటి 1 నందు ఖాళీలు కలవు కావున ఆసక్తిగల అభ్యర్థులు అర్హతల గల మహిళ అభ్యర్థులు ఈనెల 20- 12- 24న నేరుగా పాఠశాల, కళాశాల యందు హాజరై దరఖాస్తును సమర్పించాలని ప్రిన్సిపాల్ అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు

# అమిత్ షా ను కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి తొలగించాలి



**- సిపిఐ ధనుంజయ నాయుడు**

నేరేడుచర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం న్యూస్) భారతీయుల ఆరాధ్య దైవం అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గ పదవి నుంచి తొలగించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నల్ల చొక్కా ధరించి నేరేడుచర్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కొందరికి అంబేద్కర్ అంటే నచ్చకపోవచ్చు అని కానీ ప్రస్తుతం స్వాతంత్ర స్వేచ్ఛ వాయువుల పీలుస్తున్న ప్రతి భారతీయుడి ఆరాధ్య దైవం అని అంబేద్కర్ పేరు పలికేందుకు ప్రతి ఒక్కరి హృదయం ఎంతో గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన అన్నారు. సాక్షాత్తు దేశానికి కేంద్ర హెూ%శీ%శాఖ మంత్రి అయ్యుండి సోయి లేకుండా "ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదేపదే స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అని అని " వ్యాఖ్యానించడం ఆయన మూర?త్వానికి పరాకాష్టఅని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రాజేష్ ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ వనపట్ల శోభ వాసా చైతన్య కొదమగుండ్ల నాగరాజు పత్తిపాటి రమేష్ పాల్గొన్నారు

# పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం..




హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పరిధి శ్రీనగర్ కాలనీలో సి.ఎస్.ఐ షాలోమ్ చర్చి నందు సాగర్ గ్రూప్ చైర్మన్ పాస్టర్ కాంతారావు ఆధ్వర్యంలో పాస్టర్ల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రూపు సెక్రెటరీ శాంతారాజ్యం వీరి ఆధ్వర్యంలో పాస్టర్లకు బహుమానాలను ఇచ్చారు అనంతరం గ్రూప్ చైర్మన్ మాట్లాడుతూ పాస్టర్లు దేవుని విలువలను కాపాడుచు ప్రజలకు ఆయన చూపిన మార్గాన్ని బోధించాలని ఆ మార్గంలో ముందుగా మనం నడవవలి క్రీస్తు ఏ విధంగా తనను తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించాడో ఆ మాదిరికరమైన జీవితమనం జీవించాలి రాబోయే క్రీస్తు జన్మదినం మనమందరం ఆనందంగా జరుపుకోవాలని అనాధలను ఆప్తులను మనం ఆదుకోవాలి ఆ బాధ్యత మనపై ఉన్నది కాబట్టి మన పొరుగు వారిని ప్రేమించాలని క్రీస్తు చూపిన ప్రేమ జాలి దయ మనం కలిగి ఉండాలి ఇవి ప్రపంచాన్ని ఎంతో ఆకర్షించాయి ఈ లక్షణాలు కలిగి మనం జీవించాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాస్టర్ అమ్మలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కరోనా కంటే 7 రెట్లు ఎక్కువ ప్రాణాంతకమైన అంటువ్యాధి రాబోతోంది..!- డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

**- 1720లో ప్లేగు, 1817లో కలరా, 1918లో స్పానిష్ ఫ్లూ, 2019లో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసింది. ప్రపంచంలోని ఏ దేశమూ ఈ మహమ్మారి నుంచి బయటపడలేదు. ఈ ప్రాణాంతక వ్యాధుల బారిన పడి లక్షల కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఇలాంటి ప్రాణాంతక వ్యాధులపై డేంజర్ బెల్స్ ఆగటం లేదు. ఇప్పుడు డబ్ల్యూహెచ్వో భవిష్యత్తులో మరో పేరులేని ప్రాణాంతక వ్యాధి ప్రజల్ని వెంటాడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.**




కోదాడ రూరల్ న్యూస్ డిసెంబర్ 19, ( నిజం చెపుతాం )ఈ భూమ్మీద ఏదైనా ఒక అంటువ్యాధి వచ్చినప్పుడల్లా అది ప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుంది. గత 400 ఏళ్ల చరిత్రను పరిశీలిస్తే ఇదే ఈ విషయం వెల్లడైంది. 1720లో ప్లేగు, 1817లో కలరా, 1918లో స్పానిష్ ఫ్లూ, 2019లో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసింది. ప్రపంచంలోని ఏ దేశమూ ఈ మహమ్మారి నుంచి బయటపడలేదు. ఈ ప్రాణాంతక వ్యాధుల బారిన పడి లక్షల కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారు. స్పానిష్ ఫ్లూని "మదర్ ఆఫ్ ఆల్ ఎపిడెమిక్స్" అని కూడా అంటారు. దీని కారణంగా 5 కోట్లకు పైగా మరణాలు సంభవించాయి.మొన్నటికీ మొన్న కరోనా వైరస్ కూడా అంతే ప్రాణాంతకంగా మారింది.. ఇది మిలియన్ల మంది ప్రజలను మృత్యుఒడిలోకి నెట్టింది. దాదాపు మొత్తం ప్రపంచాన్ని వణికించింది. అయినప్పటికీ, ఈ ప్రాణాంతక వ్యాధులపై డేంజర్ బెల్స్ ఆగటం లేదు. ఇప్పుడు డబ్ల్యూహెచ్ఓ భవిష్యత్తులో మరో పేరులేని ప్రాణాంతక వ్యాధి ప్రజల్ని వెంటాడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. 'ఎక్స్' వ్యాధిగా చెబుతున్న ఈ వ్యాధిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరింది. దీన్ని నివారించేందుకు ప్రపంచం మొత్తం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. 'ఎక్స్' వ్యాధి గురించిన భయంకరమైన విషయం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించింది.ఈ పేరులేని అంటువ్యాధి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి ఏ రూపంలోనైనా దాడి చేయగలదని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిస్తోంది. ఈ దాడి ఎవరిపై ఎక్కడ మొదలవుతుందో వైద్య శాస్త్రానికి కూడా తెలియదని ఆందోళన వ్యక్తం చేసింది. అందరూ ప్రజలంతా సరైన రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని చెబుతున్నారు. ఆధునిక ఆహారపు అలవాట్లను తగ్గించి మేలైన పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది...

**- రావెళ్ళ సాయిశ్రీ ఆధ్యాత్మిక సేవాభావం ఆదర్శనీయం**

కోదాడ రూరల్ న్యూస్ డిసెంబర్ 19, ( నిజం చెపుతాం) అయ్యప్ప స్వాములకు అన్నదానం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల రావెళ్ల కృష్ణారావు ,మాలతి దంపతుల కుమార్తె రావెళ్ళ సాయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జన్మదిన వేడుకలని వృధా ఖర్చులు చేసే ఈ రోజుల్లో రావెళ్ళ సాయిశ్రీ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడంఆదర్శనీయమన్నారు. సాయి శ్రీ ఆధ్యాత్మిక సేవా భావాన్ని కొనియాడారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పది అన్నారు స్వాముల దీక్షలు విజయవంతం కావాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల కృష్ణారావు మాలతి, తాళ్లూరి



నరసింహారావు సరిత సందీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా...

**- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం.**

**- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల డిసెంబర్ 19( నిజం చెపుతాం న్యూస్):అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య డిమాండ్ చేశారు.అమిత్ షా మాటలను ఖండిస్తూ ఈ రోజు నేరేడుచర్ల పట్టణంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమీత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అదే విధంగా అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భే షరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని,అదేవిధంగా దాని ఆనవాలు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులను మైనార్టీలను ప్రశ్నించే వాళ్లను అణిచివేస్తూ హిందుత్వ విధానాలను అమలు చేస్తుందని అన్నారు.దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధానంలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యల సారాంశం అని అన్నారు.బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. రాబోయే కాలంలో దళిత, బహుజనులు, మైనార్టీలు,ప్రశ్నించే వారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ పార్టీ డివిజన్ నాయకులు అంబటి బిక్షం, నాయకులు రజాక్,సైదులు, వినయ్, ఆనంద్, దేవయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, బాబా తదితరులు పాల్గొన్నారు..



# భూభారతితో రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం

**- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 19 నిజం చెపుతాంకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి క్రమంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ ను రద్దు చేస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ భూభారతి "పేరుతో కొత్త ఆర్వార్ చట్టం 2024 ను రూపొందించడం అభినందనీయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి పోర్టల్లోని లోపాలను సరిదిద్దుతూ. కొత్త చట్టాన్ని రూపుదిద్దడం జరిగింది. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కవులు .కళాకారులు. మేధావులకు. శాసనసభ్యులకుసలహాలు. సూచనలలు చేసిఈ ఈ చట్టాన్ని రూపొందించినందుకు ధన్యవాదాలు. సామాన్యుల భూ హక్కుల పరిరక్షణ ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం లక్షలాది మందిని నానా తిప్పలు పెట్టినటువంటి ధరణి పోర్టల్ నేటితోటి తొలగించబడింది. కొత్త ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం నింపడం కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ధరణి పోర్టల్ లో ఉన్నటువంటి తప్పులను సరిదిద్దడం జరుగుతుంది. భూభారత్ చట్టాన్ని ఆన్లైన్లోకి తెచ్చిన తర్వాత 2014కు ముందు సబ్ రిజిస్టర్ వద్ద ఉన్న రికార్డులను అప్డేట్ చేస్తాం 2014 ముందు ప్రభుత్వ భూమి రికార్డుల ఉండి తర్వాత అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని ఏకైక లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టాన్ని రూపొందించినందుకు రెవిన్యూ మంత్రి" పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం



అదేవిధంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఈరోజు నిండు అసెంబ్లీలో స్పీకర్ సమక్షంలో గొట్టిపర్తి కేతిరెడ్డి కాలవ పనుల మంజూరు గురించి మంత్రివర్యులు "ఉత్తంకుమార్ రెడ్డి చలువతో 13 కోట్ల నిధులను మంజూరు చేయించినందుకు మరియు గత 40 సంవత్సరాల కాలంలో ఏ శాసనసభ్యులు పట్టించుకోనటువంటి కాల్వ మరువత్తలను సుమారు 150 ఎకరాల విస్తీనానికి సాగునీరు అందించాలని ఏకైక లక్ష్యంతో దాన్ని మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే గొట్టిపర్తి గ్రామ రైతులు పాక్షణ తుంగతుర్తి మరియ మద్దిరాల మండల రైతుల పక్షాన ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# సదాచార్ ట్రస్ట్ అధ్వర్యంలో నిరుపేద వదువు కు పుస్తే, మట్టెలు అందజేత

**- సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా**



సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 19 నిజం చెపుతాంభావితరాలకు మన సనాతన ధర్మం తెలియంవరచడంతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు సేవలందిస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగా దయాకర్ గుప్తా తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల సదాచార్ ట్రస్ట్ సేవా మందిర్ లో ఆర్థికంగా వెనుకబడినజిడికల్లు గ్రామము,జనగామ జిల్లా వాస్తవ్యులు ముడుంబై మంజుల - కేఎం శే ఎం కృష్ణమాచార్యులు దంపతుల కుమార్తె పెళ్లికి వధువు సోదరుడు భార్గవా చార్యులుకు పుస్తె మెట్టలను పట్టణ మున్సిపల్ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతుల ఆర్థిక సహకారంతో పుస్తె మట్టెలు అందించారు,ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు నూతన వస్త్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో ఈగ దయాకర్ గుప్త మాట్లాడుతూ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీర్వచనముతో సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి అధ్యక్షతన ట్రస్ట్ ప్రారంభించి దాతల సహకారంతో ఇప్పటివరకు తెలంగాణలో 92 మంది ఆర్థికంగా వెనుకబడిన వధువులకు పుస్తెలు మట్టెలు,నూతన వస్త్రములు ఇచ్చామని, అందులో ఒక్క సూర్యాపేట పట్టణం లోనే 62 మంది నిరుపేద వధువులకు అందజేసినట్టు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకొనే వదువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డుతో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాల శివకుమార్,నూకల వెంకటరెడ్డి, కొండపల్లి లక్ష్మా రెడ్డి, మొరిశెట్టి రవి, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై విద్యార్థుల ర్యాలీ



కోదాడ, డిసెంబర్ 19 (నిజం చెపుతాం) కోదాడ నియోజకవర్గం నడిగూడెంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు,డ్రగ్స్, గంజాయి కు బారిన పడకుండా అవగాహన కల్పించేందుకు నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులతో నడిగూడెంలో గురువారం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.అజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్,కళాశాల అధ్యాపకులు మహేష్, శ్రీను, అంగన్వాడి టీచర్లు స్వర్ణ కుమారి,కొండలమ్మా శకుంతల, సవిత, కవిత, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్,పాత్రికేయులు మహమ్మద్ అఫ్జల్, తంగేళ్ల లింగయ్య,ఆశాకార్యకర్తలు,పోలీస్ సిబ్బంది,కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల తాహసీల్దార్ కారాయలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పర్సు రాంబాబు అధికారులతో సమావేశం...

## - ధాన్యం కొనుగోలు నగదు80శాతం రైతుల ఖాతాల్లో జమ.



నేరేడుచర్ల, డిసెంబర్ 19( నిజం చెపు తాం న్యూస్): సూర్యాపేట జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యంకు సంబంధించిన నగదు 50శాతం రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ -పర్సు రాంబాబు అన్నారు. గురువారం నేరేడుచర్ల తాహసీల్దార్ కారాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం కొనుగోలు చేసిన ధాన్యానికి -రూ.421 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.352 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, మిగిలిన మొత్తాన్ని మరో రెండు రోజుల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. గతం కన్నా తక్కువ రైస్ మిల్లులకు సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించి మొట్ట మొదటి సారి జిల్లా నుంచి ఇతర జిల్లాలకు ధాన్యాన్ని పంపినట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడానికి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నకిలీ దాన్యం కొనుగోలును నియంత్రించామన్నారు. ప్రభుత్వ నిబంధనల ఉల్లఘించి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో పకడ్బందీగా చెకోపోస్టులను ఏర్పాటు చేసి కట్టడి చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో తాసీల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి, డీపీఓ అంజయ్య తాహసిల్దార్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# సీఎం కప్పు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలలో రజిత పథకం సాధించిన విద్యార్థులు




హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ పోటీలుఈనెల 17న సూర్యాపేట జిల్లాలో జరిగిన సీఎం కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ పోటీలో హుజూర్నగర్ కి చెందిన జక్కుల సుశాంత్ గౌతం అండర్ 19 విభాగంలో డబుల్ లో అభిరామ్ జోడితో ప్రథమ స్థానం రజిత పథకం సాధించాడు అదే అండర్ 19 విభాగం సింగిల్స్ లో సిల్వర్ పథకం సాధించి రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు రెండు విభాగాలలో ఎంపికైనాడు దీనికి సూర్యాపేట జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు తోట రంగారావు మరియు జక్కుల సుశాంత్ గౌతం కోచ్ లల్లు సార్ అండ్ టిల్లు సార్ అభినందనలు తెలియజేశారు జక్కుల సుశాంత్ గౌతమ్ గత సంవత్సరంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో ద్వితీయ స్థానాన్ని సాధించినాడు

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తప్పుడు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ, రైతు బంధు పథకం, రైతు బీమా తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ పూర్తిగా ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించాడని, రైతులను మోసం చేశాడని పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు,టిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కే, లక్ష్మారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, ఖిల్లా ఘన్పూర్ ఎంపీపీ కృష్ణ నాయక్, శ్రీరంగాపురం మాజీ ఎంపీపీ పృథ్వీరాజ్, రేవల్లి మాజీ ఎంపీపీ సేనాపతి, జిల్లా గొర్ల కాపరుల సంఘం మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, టి,ఆర్,ఎస్ పార్టీ వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, పెబ్బేరు మాజీ జెడ్పిటిసి పద్మా వెంకటేష్, గోపాల్ పేట రైతుబంధు అధ్యక్షులు ఏ, తిరుపతయ్య యాదవ్, వనపర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్, పెండ్యం నాగన్న యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, గోపాల్పేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి, బాలరాజ్, తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ విజయకుమార్, వనపర్తి మండలం మాజీ జెడ్పిటిసి ధర్మ్యా నాయక్, వనపర్తి మండల రైతు సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ, టిఆర్ఎస్ పార్టీ జేఏసీ నాయకులు జాత్రు నాయక్, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ఎం చంద్రశేఖర్ నాయక్, శ్రీరంగాపురం మాజీ ఎంపీటీసీ ఆర్ గౌడ నాయక్, వనపర్తి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, వనపర్తి మండల నాయకులు డేగ మహేశ్వర్ రెడ్డి, వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్టార్ రహీం,టిఆర్ఎస్ పార్టీ నాయకులు డి శ్రీనివాస్ రెడ్డి, ఎం రమేష్ (సర్పంచ్ ),కంచిరావుపల్లి సర్పంచ్ యాదగిరి, గోపాల్పేట మండలం కోఆప్షన్ సభ్యులు ఎండి మతిన్, బి మధు ముమ్మాలపల్లి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్, మాదరాపల్లి ఎం బాలరాజు, ఎం రమేష్ నాయక్ ఎస్ ఆనంద్ మున్ననూరు గార్లు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముస్తడికి వెళ్తున్న మాల మహానాడు సంఘంనాయకుల అరెస్ట్



నేరేడుచర్ల డిసెంబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్):ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను నేరేడుచర్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. మాల మహానాడు జాతీయమహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ. సూర్యాపేట, జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు వనపట్ల శోభ, సూర్యాపేటజిల్లా మాల మహానాడు సంఘంవర్కింగ్ ప్రెసిడెంట్ కొదమగుండ్ల నాగరాజు, మాల మహానాడు నేరేడుచర్ల మండలం సంఘ సభ్యులు మాల మహానాడు నాయకులు మహిళ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది మాల మహానాడు సంఘం నాయకులు అరెస్ట్ చేసి రిమాండ్లో ఉంచారు.

# టెన్త్,ఇంటర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ పాఠశాలలోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం



హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంట్లో బ్లాక్ కాంగ్రెస్ హుజూర్నగర్ నియోజకవర్గ సమావేశం అరుణ్ కుమార్ దేశముఖ అధ్యక్షుడు జరిగింది ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 28 పెద్ద ఎత్తున చింతలపాలెం చేయాలని ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం దత్తు తీసుకొని వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేయడానికి ప్రజల్లోకి తీసుకుపోవాలని వచ్చే స్థానిక ఎన్నికలు బ్లాక్ కాంగ్రెస్ నుంచి ఎవరు నిలబడ్డా పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ పని విధానంపై చర్చ జరిగింది ఈ బ్లాక్ కాంగ్రెస్ పరిధిలో మఠంపల్లి హుజూర్నగర్ చింతలపాలెం మేళ్లచెరువు ఈ మండల గ్రామాల బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ప్రజా సమస్యల మీద స్పందించి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అందగట్టాలని పేపర్ ద్వారా వార్తలు అందించాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేవిశెట్టి రామ్మూర్తి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు రేపాకుల కోటయ్య జ్ఞానయ్య మక్బుల్ పాషా పుస్తెల సైదిరెడ్డి కృష్ణారెడ్డి అనిమిరెడ్డి అంతయ్య పులిచింతల అంజిరెడ్డి బ్లాక్ కాలనీ తీర్మాన్ని ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగింది

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి...






## - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్ లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పి ఆర్. ఒ సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

## - మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్




నేరేడుచర్ల, డిసెంబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ ):విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషాముక్తభారత్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరన సందర్భంగా మాట్లాడారు. పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగాలని, మంచి సమ సమాజం నిర్మించాలని అన్నారు. మత్తు పదర్థాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును కోల్పోవద్దని కోరాఉ. వైద్యాధికారి పున్న నాగిని మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మున్సిపల -కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు రాజ్యలక్ష్మి, యశోద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పోలీస్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

# పాడి పశువుల గర్భకోశ చికిత్స శిబిరం...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా రేవల్లి మండలం కేశంపేట గోపాలమిత్ర కేంద్రం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువుల గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు చికిత్సలు నిర్వహించారు కార్యక్రమంలో మేలు జాతి దుడలో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు ఈ శిబిరంలో 14 మంది మంది రైతులు గర్భకోశ చికిత్స లు 16 16 సాధారణ చికిత్సలు 34 కృత్రిమ గర్భధారణలు మూడు చూడి పరీక్షలు 38 దూడలకు విటమిన్ ఏ నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి గోపాల్పేట మండలం పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు పశు వైద్య సహాయకులు వినయ్ గోపాల మిత్ర సూపర్వైజర్ శ్రీనివాసులు గోపాల్ మిత్రులు ఎండి మోయిన్ తిరుమలయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బిట్స్ లో ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 19: భూపాలపల్లి కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో బుధవారం నాడు ఈనాడు ప్రతిభ పాటవాలా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. వక్తృత్వ పోటీలోని అంశం..మాతృభాష పరిరక్షణ - పండుగలు సాంప్రదాయాలు అనే అంశాల మీద విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. వారిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనాడు సంస్థ తరపున బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి నాగోతు జోషిత్ 10 వ తరగతి, ద్వితీయ బహుమతి మర్రి సహస్ర యాదవ్ 9వ తరగతి, తృతీయ బహుమతి షేక్ రెహాన్ ఖాద్రీ 10 వ తరగతి విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ ఏ.వనజ, సెక్రటరీ డాక్టర్ జి. రాజేశ్వర్ రెడ్డి, స్థానిక ప్రిన్సిపాల్ శ్రీ ఎన్ .రాజేష్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# పెన్షన్ దారుల కథనభేరిని జయప్రదం చేయండి




గార్ల, డిసెంబర్ 19, నిజం న్యూస్:- కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి,పాత పెన్షన్ విధానం కొనసాగించాలని, కోరుతూ ఈ నెల 22న ఇస్లామీయ కాలేజ్ గ్రౌండ్ వరంగల్ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కాకతీ కథనభేరిని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెన్షనర్లతో పాటుగా టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి వీరు నాయక్, గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్ నాయక్, బయ్యారం మండలం సిపిఎస్ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి మరియు శ్రేణులతో పాటు పోస్టర్ ను మధ్యాహ్నం లంచ్ సమయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్, గార్ల మండలం ప్రధాన కార్యదర్శి అడపాల ప్రసాద్ రావు, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఇస్లావత్ చాంప్ల నాయక్, బానోతు జోగియా నాయక్, వేముల రవీందర్, సిహెచ్ సత్యనారాయణ, డాక్టర్ యు శ్రీనివాస్, జి రాంబాబు, రాజశేఖర్, తాజుద్దీన్,సత్యనారాయణ, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కు పాలభిషేకం చేసిన జల్లి గ్రామ రైతులు




చెన్నారావు పేట్ డిసెంబర్ 19(నిజం చెపుతాము ) గత 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమి గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి పట్టకాలంలో లేకుండా చేసి ప్రభుత్వం నుండి వచ్చే రైతు బంధువు సబ్సిడీ మరియు రైతు రుణమాఫీ గాని రానివ్వకుండా చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణినీ బంగాళాఖాతంలో తొక్కి కొత్తగా భూమాత అనీ తీసుకువచ్చి కాస్తులో ఉన్న రైతులకు పట్టా ఇస్తామని చెప్పినందుకు దాదాపుగా 450 ఎకరాల రైతులు జల్లి ఎల్లయ్య గూడెం కాలనీ అమీనాబాద్ శివారు తిమ్మరంపాడు శివారు రైతులు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు ఎండి రఫీ బిట్ల శ్రీనివాస్ పింగిలి రజనికర్ రెడ్డి చిలుపురి వీరస్వామి గంధం బాలరాజు రాధారపు యకాంబరం అంబాల శ్రీనివాస్ జరుపుల ప్రవీణ్ జరుపుల శ్రీను పులి చేరి నరేష్ ఎండి సుభాన్ ఎండి రజాక్ మెండే భద్రయ్య ఏడాకుల మల్లయ్య రాధారపు ఐలయ్య భూక్య రవి అంబాల రంజిత్ మేడే విజేందర్ బిక్కు జరుపుల కిషన్ భూక్య రాజేందర్ కొర్ర కిషన్ బోడ కిషన్ కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేసిన భూపాలపల్లి జిల్లా 108 మేనేజర్ నరేష్




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 19: భూపాలపల్లి కేంద్రంలోని కోంపల్లి గ్రామంలో ఒంటరి రాజయ్య (55) అనే వ్యక్తి బుధవారం నాడు తన ఇంట్లో కాలు జారీ పడడంతో తొడ ఎముక విరగడం జరిగింది. హుటాహుటిన భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తీసుకురావడంతో, ఆసుపత్రి వైద్యులు పరీక్షించిన అనంతరం, పేషెంట్ కి వెంటనే సర్జరీ చేయాలి. కావున పేషెంట్ కి రక్తం అవసరం ఉందని వైద్యులు తెలిపారు. స్థానికంగా అక్కడే ఉన్న భూపాలపల్లి జిల్లా 108 మేనేజర్ మేరుగు నరేష్ యాదవ్ విషయం తెలుసుకొని, మంచి మనసుతో పేషెంట్ రాజయ్యకి వెంటనే జిల్లా ఆసుపత్రిలో రక్తదానం చేశారు. భూపాలపల్లి జిల్లా వైద్య బృందం మరియు పలువురు, జిల్లా 108 మేనేజర్ నరేష్ నీ అభినందించారు.

# దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి...

- మదర్ తెరిసా వికలాంగుల సమాఖ్య తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు.
- దివ్యాంగులు గ్రూపులుగా ఏ ర్పడి మెప్మా ఆధ్వర్యంలో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.
- ఐదుగురు దివ్యంగుల కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి పొదుపు చేసుకుంటే వారికి బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుంది.
- బ్యాంకుల ద్వారా రుణాలు అందుకున్న దివ్యాంగులు వ్యాపారాలు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాలి.

**మెప్మా పీడి విజయ.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,( నిజ%శీ% న్యూస్).దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడి మెప్మా ఆధ్వర్యంలో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మెప్మా పీడీ విజయ అన్నారు. మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సిఎల్ఆర్పి దుగ్గి సారయ్య అధ్యక్షతన మదర్ తెరిసా వికలాంగుల సమాఖ్య 9 వ వార్షికోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ, మున్సిపల్ కేంద్రంలోని దివ్యాంగులు, ఐదుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి పొదుపు చేసుకుంటే, వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఆ రుణాల ద్వారా దివ్యాంగులు ఆయా వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే.వారికి పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కేంద్రంలో ఉన్న దివ్యాంగులు ఎవరైనా గ్రూపులుగా ఏర్పడని వారు ఉంటే,ఐదుగురు కలిసి ఒక గ్రూపు చొప్పున ఏర్పడి పొదుపు చేసుకోవాలని సూచించారు. అనంతరం మదర్ తెరిసా వికలాంగుల సమాఖ్య నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన జంపాల రాజు, కార్యదర్శిగా సమ్మక్క, సహాయ కార్యదర్శిగా మోతే సుజాత, ఉపాధ్యక్షులుగా అమీర్ పాషా, కోశాధికారిగా,తుమ్మనపల్లి రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్,డి ఇ ఉపేందర్.టిఆర్ వీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్ల ఉపేందర్ గౌడ్,సిహెచ్ సుధాకర్, శోభన్ బాబు, సైదులు, నాగరాజు.. అన్న. మహేష్, మధు.,మోహన్, బాలకృష్ణ.. సహదేవ్,సీసీలు ఉమా, శైలజ. పాల్గొన్నారు.

# జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం,(ఎన్ డి ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో... స్థానికులకు అవగాహన సదస్సు

(నిజం చెపుతాం) రామగుండ%శీ% డిసెంబర్ 19.ఆకస్మికంగా ఎదురయ్యే ఉపద్రవాల నుండి, బయటపడడంపై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్ డి ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో..సప్తగిరి కాలనీ లో గురువారం స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు నీళ్ళల్లో జారి పడడం,పిడుగులు పడడం,వరదలు రావడం వంటి విపత్తులు ఎదురయినప్పుడు బాధితులు,చుట్టు ప్రక్కల వారు ప్రతిస్పందించాల్సిన తీరుపై,జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ప్రతినిధులు అవగాహన కల్పించారు.అలాగే గ్యాస్ సిలిండర్ మంటలు,కరెంట్ షాక్ వంటి ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గుండె పోటు వచ్చినప్పుడు,సి పి ఆర్ చేయడం గురించి కూడా ప్రదర్శిస్తూ,అవగాహన కల్పించారు.ఎన్ డి ఆర్ ఎఫ్ పదవ బెటాలియన్ (విజయవాడ) కమాండర్ ఐ ఎన్ ఎస్ పి బబ్లు బిశ్వాస్ ఆధ్వర్యంలో... నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో, రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి,నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్,ఫైర్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ మండల విద్యాధికారి చంద్రయ్య,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,సానిటరీ




ఇన్స్పెక్టర్ లు,సానిటరీ సూపర్ వైజర్లు,నగర పాలక సంస్థ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు. కాగా,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం గతంలో వరద ముంపు కు గురయిన లోతట్టు ప్రాంతాలతో, పాటుగా గోదావరి నదీ



తీరాన్ని సందర్శించింది. లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ అలాగే సహాయక చర్యలు చేపట్టడంపై ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రతినిధులు అధికారులకు అవగాహన కల్పించారు.

# రామగుండం సర్కిల్ ఆఫీస్,రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ

(నిజం చెపుతాం) రామగుండం డిసెంబర్ 19.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలిపోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. ఐజి గురువారం నాడు తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు.అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపితో కలిసి,పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను,పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు.నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను,రోడ్డు ప్రమాదాల నివారణకు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరును,అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే




ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు.నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు,నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తూ సమాచార సేకరణ అవరమని,బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐకి,సిబ్బందికి సమాచారం అందించి వెంటనే



పిలిపించుకోవాలన్నారు.బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి దికిపిఒ చేతన ఐపిఎస్,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్,రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్,రామగుండ%శీ% ఎస్ఐ సంధ్యారాణి,ఎన్టిపిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్, అంతర్గం ఎస్.ఐ వెంకట్ ఉన్నారు.

# కేంద్రమంత్రి అంబేద్కర్ గురించిచులకనగా మాట్లాడడం హేమమైన చర్య దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

నరసింహుల పేట డిసెంబర్ 19 నిజం చెబుతాం కేంద్ర మంత్రి అమిత్ షా నిన్న పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ గారికి చులకనగా మాట్లాడుతూ అవమానించిన అమిత్ షా వాక్యాలను దేశ ప్రజలు భారత రాజ్యాంగము ఆ గౌరవ వచ్చేలా ఉన్నాయి అన్నారు పార్లమెంట్లో ఉండడానికి అలాగే తనకు నచ్చిన మతం గురించి మాట్లాడడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఆర్టికల్ 25 అని గుర్తు చేశారు దేశంలో పలు సందర్భాల్లో బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రత్యక్షంగా ప్రకటించడం దేశ విద్రోహ చర్యగా పరిగణించాలి గొప్ప సంఘంసంస్కర్త రాజ్యాంగ నిర్మాత అయినా అంబేద్కర్ గా గురించి ఒక ప్రజాస్వామ్య బద్ధమైన పదవిలో ఉండి కూడా విమర్శించడం సరైనది కాదానికి దీనికి వెంటనే అమిత్షా తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రజలు కోరుతున్నారు%ూజ% వర్గీకరణను వర్గీకరించుట కొరకు ఏర్పాటు చేసిన జస్టిస్ శ్రీ శమీమ్ అక్తర్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఏకసభ్య కమీషన్ గారికి %వీజీ% మాదిగ జాగృతి సంఘం మహబూబాబాద్ తరుపున 15శాతం రిజర్వేషన్ లను తెలంగాణా లో




70శాతం ఉన్న మాధిగలను 10శాతం కేటాయించాలి. 30శాతం ఉన్న మాలలకు 4శాతం 1శాతం లోపు ఉన్న %ూజ% ఉప కులాలకు 1శాతం రిజర్వేషన్లు కేటాయించాలని హన్మకొండ జిల్లా కార్యాలయంలో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల విచారణ ఏకసభ్య కమిషన్ శామీమ్ అక్తర్ గారికి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ ఐలపాక వెంకన్న మహరాజ్, నర్సింహులపేట మండల కన్వీనర్ హెచ్చు దేవేందర్ మహరాజ్, రాంపాక సుధాకర్ మహరాజ్, సుంచు మురళి మహరాజ్ మరియు ధర్మారావు కర్నాకర్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షటీమ్స్ లక్ష్యం...




- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన
- బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు
- మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద.



ఏటూరునాగారం డిసెంబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మహబూబాద్ పరిధిలోని అక్షర కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కెకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై సునంద సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు షీ టీం పనితీరు, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి అవగాహన కల్పించారు.కరుణాకర్ ఎస్ఐఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్సై షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ బాలికలను ,మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, చదువుకునే పాఠశాలలో కానీ బయట గాని ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించిన, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని సూచించారు. ఇట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం,

**డయల్ 100 యొక్క ప్రాముఖ్యత...**

సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన, మానవ అక్రమ రవాణా మద్యపాన నిషేధం మొదలగు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కం హెచ్ఎం బిజు పీటర్ సార్ మరియు అధ్యాపక సిబ్బంది 160 మంది విద్యార్థిని విద్యార్థులు,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి,రమేష్ భరోసా సిబ్బంది జోష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి...

**- పల్లె స్థాయి నుండి గ్రామీణ క్రీడలు,సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడానికి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ క్రీడా కప్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి.**

**- క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,( నిజం న్యూస్)గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి,తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యా, వ్యక్తిత్వ వికాసానికి, క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం, సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని, ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగాఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్‌గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని, అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుతకాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాస్ఫూర్తి, సంకల్పశక్తి, ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం క్రీడల ద్వారా పెరుగుతాయని, ఇవి మన జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదనీ ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ




స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్ ప్రశంసించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారినీ జ్యోతి, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, పి.ఈ.టి లు, నయీమ్ శంకర్ నాయక్ పద్మావతి,ఐలయ్య, సునీత , క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి...

**-బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజలు.**

**-రవాణా శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**-సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

**-త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

బయ్యారం:డిసెంబర్.19.(నిజం చెపుతాంబయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో రూట్ -1 మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండ మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్త పాత ఇర్సులాపురం, రామగుండాల, జగత్రావుపేట కంబాలపల్లి నారాయణపురం ఇల్లందు రూట్ - 2 మహబూబాబాద్ నుండి కంబాలపల్లి, గురిమెళ్ళ వినోభానగరం, గౌరారం, బాలాజీ పేట, పెత్తళ్లగడ్డ బయ్యారం రూట్ -3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి,కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి కస్తూరినగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే నామలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు.వారిని చూసేందుకు వచ్చే వారి తల్లిదండ్రుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రాష్ట్రంలో ఉండబడే ప్రతి ఒక ప్రైవేట్ ఆర్టీసీ బస్సులను నామలపాడు స్టేజి దగ్గర స్టాప్ చేయాలనీ వినతి పత్రం అందజేశారు.ఇల్లందు నియోజకవర్గ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రాన్ని అందుకొని సానుకూలంగా స్పందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులకు గురి కాకూడదని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం.అలాంటిది ఏజెన్సీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందికి గురి కాకుండా ఎలాంటి జాప్యం లేకుండా త్వరితిగతిన బస్సు సౌకర్యం



కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు ధరకాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం డిసెంబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు ఇట్టి ఆదేశముల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది మరియు జిల్లా స్థాయిలో నిర్వహించవలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నాను కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు టీఎస్ డబుల్ ఆర్ ఎస్ జాకారం లో ఈ తేదీల ప్రకారంగా హాజరయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించవలసిందిగా యువజన క్రీడల అధికారి తులా రవి ఆదేశించడం జరిగింది జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ వాలీబాల్ రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది 20. 12. 2024 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ మరియు వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నోకర్స్ నిర్వహించడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొనవలసిందిగా కోరనైనది ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి గారు ఒక ప్రకటనలో తెలిపినారు

# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష...

**- అమీషా వ్యాఖ్యలు నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.**

**దుడ్డేల రామ్మూర్తి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,( నిజం న్యూస్)ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి, బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగం అంబేద్కర్.విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులుకులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలి. అన్నారు ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ



ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ మందుల మహేందర్ మచ్చ వెంకన్న పులిబుజ్జి వెంకన్న ఇల్లటూరి లాలయ్య ఇస్లావత్ రెడ్డి, గాడి పెల్లి వెంకన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఫివర్ సర్వే..



ఏటూరునాగారం డిసెంబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలమేరకు కొండాయి వైద్య అధికారి డా. ప్రణీత్ కుమార్ కొండాయి గోతికోయగూడెంలో హెల్త్ క్యాంపు మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది.ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది.38 మంది మందులు ఇవ్వడం జరిగింది ఇ%శీ%దులో ముగ్గురు మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది వారికి తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది, గర్భిణీలు చెక్ చేసి ఆహారం మరియు పరిశుభ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి



త్రాగమని చూచనలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమ%శీ%లో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఆశలు లక్ష్మి, జ్యోతి,భాగ్య లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 19: భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం రహదారి వద్ద, సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ పసుల వినయ్ కుమార్. ఈ సందర్భంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యా శాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలోని విద్యారంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అంతేకాకుండా ఈ సమగ్ర శిక్షలో సుమారు 18 సంవత్సరాల నుండి 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య కోసం కృషి అందిస్తున్నారు. వాళ్లలో ఆర్థికంగా వెనుకబడిన వారు కూడా ఉన్నారు. వాళ్ల యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని, సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి. తక్షణమే పేస్కేల్ అమలు చేయాలి. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఎంగేజింగ్ విధానాన్ని తొలగించాలి. ఈ డిమాండ్ల సాధన కోసం వాళ్లు చేసే ప్రతి కార్యక్రమంలో మా వంతు అండదండలతో వాళ్ల సమస్యల పరిష్కారం




కోసం అనునిత్యం పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెడీ సతీష్ రెడ్డి దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెషన్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనిగారపు సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీష్, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎం.డి చాంద్ పాషా, తోకల వేణు, కే రాజయ్య, సిహెచ్ సునీత, చంద్రకళ, నిర్మల,నరేష్, శ్రీనివాస్ తిరుపతి ప్రసాద్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 19(నిజం చెపుతాము )సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమము ఈరోజు జల్లి గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహమ్మద్ రఫీ మహమ్మద్ సుభాన్ రజాక్ బో డ కిషన్ మేడే విజేందర్ జరుపల ప్రవీణ్ గంధం బాలరాజ్ రాధారపు ఏకాంబరం అంబాల రంజిత్ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# కేరళ ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు వీడాలి

## - సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం డిమాండ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,( నిజం న్యూస్).కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి వెంటనే మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో గురువారం ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. కేరళ సంఘీభావ సభలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంట ఉపేందర్, అల్వాల వీరయ్య,గునగంటి రాజన్న లు మాట్లాడుతూ, తుఫాన్ సందర్భంగా కేరళ రాష్ట్రంలో వరదల వల్ల వేలాదిమంది నష్టపోతే కేవలం ఒక పైసా కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఆ ప్రభుత్వం పట్ల కక్ష సాధింపు ధోరణి వహించడం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తగదని వారన్నారు. దేశంలో విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలు లో ముందంజలో ఉన్న కేరళ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి వెంటనే మార్చుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న నిరంకుశ వైఖరి వలన రాష్ట్ర హక్కులుదెబ్బతింటున్నాయని వారన్నారు. తక్షణం కేరళకు రావలసిన అన్ని రకాల నిధులను వెంటనే మంజూరు చేయాలని, లేనిచో దేశ వ్యాపితంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సభలో నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, నల్లపు సుధాకర్, తోట శ్రీనివాస్, పల్లా ప్రభాకర్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ఆర్టీసీ డిపో లో... డయల్ యువర్ డి.ఎం ప్రోగ్రాం



(నిజం చెపుతాం). రామగుండం డిసెంబర్ 19. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం,విలువైన సలహాలు న ా చ న ల ం కొరకుగోదావరిఖని,పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రయాణికుల కు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క సేవలను,సౌకర్యాలను మరింత మెరుగుపరుచుకునేందుకు గాను, ప్రయాణికుల సమస్యలను,తమ విలువైన సలహాలను, సూచనలను స్వీకరించేందుకు గాను, రేపు అనగా... 20. డిసెంబరు. 2024. రోజున,ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు,డయల్ యువర్ డి.ఎం ప్రోగ్రామ్ ను నిర్వహించబడును. కావున ప్రయాణికులు తగిన సమయంలో ఫోన్ చేసి,తమ విలువైన సలహాలను,సూచనలను 9959225922 గల నెంబర్ కు కాల్ చేసి,సలహాలను సూచనలను తెలియజేయగలరు.ఎం.నాగభూషణం డిపో మేనేజర్,టి.జి.ఎస్.ఆర్.టి.సి గోదావరిఖని డిపో.

# సీఎం కప్ 2024 జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 19: భూపాలపల్లి జిల్లాలో సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు చెల్పూర్ గ్రామంలో భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ సిహెచ్ రఘు ఆధ్వర్యంలో ఈ క్రీడలకు స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షతన బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీచాగంటి ఆనంద్, పేట టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్ ,చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ ,స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి మధుకర్, ఎంపిటిసి మల్హాల్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత ,శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పి ఈ టి లు ,సైక్లింగ్ క్రీడాకారులు ,గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళీ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



## - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి

గూడూరు ప్రతినిధి డిసెంబర్ 19 నిజం చెబుతాం నిండు అసెంబ్లీలో సీతానగరం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారంమహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో సితానగరం గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా తమ వ్యవసాయ భూములకు సంబంధించిన పట్టలు లేక అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారు అనే విషయాన్ని నిండు అసెంబ్లీలో సీతానగరం గ్రామ రైతుల తరుపున పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ రైతులకు పట్టాలు కల్పించేలా కృషి చేయాలని నిండు అసెంబ్లీలో ప్రకటించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు నేకోండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మారం కిషన్ రెడ్డి, వాసం సునీల్, రాంచందర్ రెడ్డి, వాక్యా నాయక్, ఆకుల వెంకన్న, రాగిడి రాజిరెడ్డి, యాదవ రెడ్డి, రామిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపికైన బిట్స్ విద్యార్థులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 19: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని ఇద్దరు విద్యార్థులు సీ.ఎం. కప్ 2024 - 25 లో భాగంగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డి.వై.ఎస్. ఓ మరియు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్ బాల్ పురుషుల విభాగం నుండి బాలాజీ విద్యార్థులు ఎంపికయ్యారని, త్వరలో ఈ నెల 27 నుండి 29 వరకు హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలియజేశారు. ఈ పోటీలకు ఎంపికైన 10 వ తరగతి విద్యార్థులు పిక్కల సాత్విక్ మరియు చంద్రగిరి రితిక్ బాబు లను ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని, జిల్లాకి, పాఠశాలకి మరియు వారి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, దానిలో భాగంగానే విద్యార్థులకు ప్రతిరోజు క్రీడలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ ఏ. వనజ, సెక్రటరీ జి .రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# మదర్ తెరిసా ఫౌండేషన్ కి వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు విరాళం అందజేత



చందుర్తి డిసెంబర్ 19(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలు మదర్ తెరిసా ఫౌండేషన్ కి విరాళం అందజేశారు. పిల్లలు రెండు రోజుల పాటు సాయంత్రం పాఠశాల అయిపోగా ఒక గంట పాటు దగ్గరలో ఉన్న ఇంటింటికి వెళ్లి అనాధ పిల్లలకు సహాయం చేయాలని అడిగి విరాళాలు వసూలు చేశారు. చిన్న చేతులతో పిల్లలు సహాయం చేయడాన్ని యాజమాన్యం మరియు పలువురు సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలకి చిన్న వయసు నుండి సహాయం చేసే గుణం ఉండాలని పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణా చారి అన్నారు. ఈ కార్యక్రమంలో విరాళం ఎక్కువగా ఇచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ని మదర్ తెరిసా ఫౌండేషన్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, మదర్ తెరిసా ఫౌండేషన్ వారు పాల్గొన్నారు...

# అంబేద్కర్ కు బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని హెూం మంత్రి,అమిత్ షా



ఇల్లంతకుంట డిసెంబర్19(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపొయినదని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దేవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పొతారని మాట్లాడి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచిన అమిత్ షా తిరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాల నాయకులు పసుల వెంకటి మాట్లాడుతూ దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా కి ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమానం పరచడమే అవుతుంది అని అన్నారు. ఈ రోజు మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు, అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదు, రాజ్యాంగం ద్వారానే తెలుసుకున్నావు అనే సంగతి మరిచావ అని, నీకు మోక్షం కావాలంటే చచ్చిపోయి నీ దేవుడు దగ్గరికి వెళ్లిపో నీకు స్వర్గం కనిపిస్తది,అంతేకాని ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే దేశ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు పసుల వేంకటి తడకపెల్లి భూమయ్య ,పట్నం మహేందర్ బెజ్జంకిశ్రీనివాస్ ,కుంటాలరామచంద్రం ,మచ్చ ప్రభాకర్, బట్టి క్రాంతి బర్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చుటకు నిరంతర ప్రయత్నం చేస్తాం



ఇల్లంతకుంట డిసెంబర్ 19(నిజం చెపుతాం) మానవే సేవే మాధవ సేవఅన్నం పరబ్రహ్మ స్వరూప%శీ%.కరీంనగర్ మంచిర్యాల చౌరస్తా లో కరీంనగర్ లో ఉన్న హస్పిటల్ బాధితులకు,అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కుమార్ మాట్లాడుతూ ఫంక్షన్ ల్లో ఆహారం మిగిలిన పుట్టిన రోజు పెళ్లి రోజులు పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఇలానే అన్న దానం చేయాలి గాలిపెల్లి కుమార్ ఆకలి తో అలమటిస్తున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది. ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. మనిషి ఆశకు అంతులేదు. అదుపు అంతకన్నా ఉండదు ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు కూడా ఉన్నారు. ఆకలి అని అన్నవారికి అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారు అలాగే ఫంక్షన్స్ లో అన్నము మిగిలుతే కుమార్ కి సమాచారం ఇవ్వండి 9959506997.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - మాజీ మండల అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్..



మాడ్గుల డిసెంబర్ 18 (నిజం చెపుతాం):అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నాడు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మాడ్గుల పంచాయతీ కార్యదర్శి వాజీంకు సూచించారు.ఈ మేరకు గురువారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేలో ఆయన పాల్గొని ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి లబ్ధిదారుల జాబితా పంపనట్లు ఆయన తెలిపారు.ఈ సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివ,లక్ష్మమ్మ మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,మసన విష్ణు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రావణ్ రెడ్డి,బాలవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం




మాడ్గుల డిసెంబర్ 18 (నిజం చెపుతాం): మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కూర రాజు మృతి చెందాడు.విషయాన్ని ట్రస్టు సభ్యుల ద్వారా తెలుసుకొని మృతుని కుటుంబానికి ఉప్పల వెంకటేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ట్రస్టు ద్వారా 3000 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్ రెడ్డి, పల్లేటి పద్మ యాదయ్య, గ్రామస్తులు తోట వెంకటయ్య,కాస పర్వతాలు, కూర ముత్యాలు, ఉడుతల డాక్సరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల నివారణకు నూతన రెవెన్యూ చట్టం...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మసీద్ బండ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్వోఆర్ 2020 రద్దు పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు కొత్త ఆర్వోఆర్ చట్టం. భూసమస్యలను తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలోనే పరిష్కరించుకునే అవకాశం భూ సమస్యల పరిష్కారానికి డివిజన్, జిల్లా. రాష్ట్ర స్థాయిలో ల్యాండ్ ట్రైబ్యునళ్లు ఏర్పాటు గ్రామ కంఠంలో నివాస స్థలాలకు యాజమాన్య హక్కులు వ్యవసాయేతర భూములకు మ్యుటేషన్ అవకాశం ప్రతీ భూకమతానికి భూధార్ సంఖ్య కేటాయింపు అని చెప్పుకొచ్చారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి.. రాజీనామా చేయాలి



## - షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 19 దేశ ప్రజలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట గురువారం కాంగ్రెస్ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ భవనం ఎదుట మంత్రులు ఎమ్మెల్యేలు పలువురు ఆందోళనకు దిగారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేసినట్టు స్థానిక మీడియా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశ

# మాడ్గులలో అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



మాడ్గుల డిసెంబర్ 18 (నిజం చెపుతాం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాడ్గుల మండల కేంద్రంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా మాట్లాడుతు అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు తగదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదేమోని దళపతి గౌడ్, మేరావత్ రమేష్, పగడాల ధర్మ, బి శేఖర్,అన్నే పాక కిరణ్,శేఖర్,వెంకటేష్, సుధాకర్, శేఖర్ జింకల రాకేష్ శ్రీకాంత్,మెట్టు శివ,పాష తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా మోడీ దిష్టిబొమ్మ దానం చేసి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



జనగాం జిల్లా డిసెంబర్ 19 (నిజం చెప్తాం): భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ పై, అమిత్ షా అవమానకర మాటల కు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో అమిత్ షా మోడీ దిష్టిబొమ్మ దానం చేసి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిన్న పార్లమెంటులో జరిగిన చర్చలో భాగంగా అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బిజెపి కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటుంది. అంబేద్కర్ అంటేనే మతతత్వ పార్టీ అయిన బిజెపికి చిన్న చూపు, అంబేద్కర్ ని అవమానపరిస్తే, దేశ ప్రజలను అవమానపరిచినట్టే, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి, అంబేద్కర్ పేరుకు బదులు దేవుని స్మరిస్తే పుణ్యం వస్తుందని అమిత్ షా మాట్లాడటం సిగ్గుచేటు, ఈ దేశ రాజ్యాంగ సృష్టికర్త మాకు దేవుడు. మేము దేవుడిని స్మరించే కంటే మా బతుకులు బాగుపడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ పేరు తలచడం మాకు మంచిది. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉందని అధికార మదంతో విర్రవీగితే రానున్న రోజుల్లో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.. అమిత్ షా నీ తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి ఉపసంహరించాలి, లేదంటే ఈ నిరసనను మరింత ఉధృతం చేస్తాం అంటూ ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.

# సిఎం.ఆర్.ఎఫ్.చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి



వెల్గటూర్ డిసెంబర్ 19(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలో సి.ఎం.ఆర్.ఎఫ్.చెక్కుల పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో 56 మంది లబ్దిదారులకు రూ.18లక్షల 18 వేల విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జెనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదారి రమేష్, బండెల ఉదయ్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్, ఏ.ఎం.సి. డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బిసగోని హరీష్, నల్ల తిరుపతి, మన్నే జితేందర్, శ్రవణ్ రెడ్డి, రేగుంట నర్సయ్య, పాక రవీందర్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, రత్నాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయక నిది చెక్కులు పంపిణి



వెల్గటూర్ డిసెంబర్ 19(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట్ గ్రామంలో ప్రభుత్వవిప్ ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం సుమారుగా 130000 వేయిల రూపాయల విలువ గల సిఎం.ఆర్.ఎఫ్. చెక్కులని 6 గురి లబ్ది దారులకి గ్రామ కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు దుంపట సత్యం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస వినోద్ కుమార్,మాజీ ఎంపీటీసీ సప్ప రాజు సీనియర్ నాయకులు అన్నమనేని సత్యనారాయణ రావు, సప్ప తిరుపతి, కొత్తపెల్లి రాజు,ఇంజపూరి రాకేష్, వెంకటేష్, మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



లోకేశ్వరం, డిసెంబర్ 19 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని లక్ష్మీ నగర్ తండా కు చెందిన మూడ్ రాందాస్ అనే వ్యక్తి తాగుడుకు బానిసైనాడు.దింతో అతని భార్య సుశీల ఎందుకు తాగి ఇంట్లో గొడవ పెడుతున్నావని మందలించగా ఆమె భర్త రాందాస్ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయగా ఆమె వెంటనే డయల్ 100 కు కాల్ చేసింది. కాల్ చేయగానే లోకేశ్వరం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన బ్లూ కోల్డ్ సిబ్బంది రాజేశ్వర్ మరియు రాజ్ కుమార్ వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి రాందాస్ యొక్క ఇంటి తలుపులు బద్దలు కొట్టి అతనిని రక్షించారు. అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి అతని భార్యకు అప్పజెప్పారు. ఈ విషయమై లోకేశ్వరం ఎస్ ఐ అశోక్ వెంటనే స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడినందుకు తమ సిబ్బందిని అభినందించారు.

# జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన

## - క్రీడాకారులకు పతకాలు అందజేసినస్పోర్ట్స్ ఆఫీసర్

భద్రాచలం డిసెంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సీఎం కప్ 20 24 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి, గురువారం రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇవ్వడం జరిగింది.ఈ గెలుపొందిన క్రీడాకారులను స్పోర్ట్స్ ఆఫీసర్ పరావంద రామిరెడ్డి, అభినందించడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 20 24 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధరామిరెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమలరావు, మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆదివాసి గ్రామాలను.. గ్రూపులుగా విడదీస్తున్న.. ఇసుక దళారీ వ్యవస్థ..

## - గోండ్వానా సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు.. పాయం

చర్ల డిసెంబర్ 19( నిజం న్యూస్ ) ఇసుకర్యాంపుల పేరుతో పంచాయతీలలో ఆదివాసి గ్రామాలను ఇసుక దళారీల వ్యవస్థ గ్రూపులుగా విడదీస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అడవి మీద భూమి మీద ఇతర సహజ వనరులపై ఆదివాసీలకు హక్కు ఉన్నప్పటికీ ఆ యొక్క వనరులు ఆదివాసులకు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్త పరిచారు.షెడ్యూల్ ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాలైన భద్రాచలం నుండి వాజేడు వరకు అటు బూర్గంపాడు నుండి ఏటూరునాగారం వరకు కొనసాగుతున్న ఇసుక ర్యాంపులు అందులో గిరిజన మహిళ సొసైటీలు పేరుకు మాత్రమే పెత్తనం మొత్తం రేసింగ్ కాంట్రాక్టర్లదే కొనసాగుతుందని అన్నారు ఇసుక ర్యాంపుల పేరుతో మొత్తం గ్రామాలలో అమాయక ఆదివాసీల మధ్య గొడవలు పెట్రేగి పోతున్నాయని ప్రశాంతంగా ఉన్న ఆదివాసి గ్రామాలు ఇసుక ర్యాంపుల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఇసుక పెట్టుబడిదారులు గ్రామాలలో ఉన్న పెద్ద మనుషులు మరియు మహిళలు యువకులకు తలమో పలమో ఇచ్చి గ్రూపులుగా తయారు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గడిచిన 10 ఏండ్ల కాలంలో ఇసుక ర్యాంపుల నుండి సొసైటీ సభ్యులు గానీ ఆయా పంచాయతీ పరిధిలో గల ఆదివాసి ప్రజలు ఏ మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందారో అధికారులు వెల్లడించాలని అన్నారు. ప్రతి సొసైటీ సభ్యుల బ్యాంక్ బ్యాలెన్స్ ఎన్ని లక్షల రూపాయల జమ చేసి ఆర్థికంగా ఇసుక ర్యాంపుల ద్వారా ఎదిగారని సూటిగా ప్రశ్నించారు పంచాయతీ పరిధిలో గల కొన్ని గ్రామాలను రెవెన్యూ సరిహద్దు బౌండరీలు లేనప్పటికీ ఆదివాసీలకు ఇసుక ర్యాంపు పేరుతో ఆశ సూపి ఇబ్బడి ముబ్బడిగా 10 లేక 12 మందిని సొసైటీ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుని గ్రామాలలో గొడవలకు హాజ్యం పోస్తున్నారని



విమర్శించారు ఈ యొక్క కార్యక్రమంలో మానవ హక్కుల సంఘము జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ బీరబోయిన శేఖర్ శరం రవీందర్ శరం సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ గా వెంకటేశ్వరరావుకి పదోన్నతి

భద్రాచలం డిసెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న ఏ వెంకటేశ్వరరావుకి ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.. పరిశోధన అంశాలలో ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని అన్నారు.డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో వెంకటేశ్వర్లు తనకున్న అపారమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్) పాల్వంచ లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన కళాశాల ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏ.వెంకటేశ్వర్లు.కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నటువంటి డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ప్రొఫెసర్ గా పదోన్నతిని పొందడం జరిగిందని ఆమె తెలిపారు.అదేవిధంగా పరిశోధన అంశాలలో ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లుఎంతో కృషి చేశారని డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో వెంకటేశ్వర్లు, తనకున్న అపారమైన అనుభవంతో పనిచేశారని మరియు సారు పరిశోధనా అంశాల్లో నిష్ణాతులని తాను ఇప్పటివరకు మూడు అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనడం జరిగిందని నాలుగు జాతీయ సెమినార్లను కండక్ట్ చేయడం జరిగిందని 2010 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా అవార్డు పొందడం జరిగిందని అదేవిధంగా 2017 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డును పొందడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పది సంవత్సరముల సీనియార్టీ కలిగిన ప్రొఫెసర్గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పేరు పొందడం జరిగిందని, తాను పబ్లికేషన్ చేసినటువంటి పేపర్లు దాదాపుగా 40 కి పైచిలుకు మరియు నేషనల్ కాన్ఫరెన్స్ దాదాపు 50 సెమినార్లలో సార్ పాల్గొనడం జరిగిందని ఐ ఎస్ బి ఎన్ పుస్తకాలలో సారు రాసినటువంటి రచనలు దాదాపుగా 20 పబ్లిష్ కావడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లను కళాశాల



అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వేముల కామేశ్వరరావు సూపరిండెంట్ విజయ్ ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ శెట్టి స్వరూపారాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి హారిక శివ కమలాకర్ మధు వేణు రాందాస్ తదితరులు పాల్గొన్నారు. పనిచేశారని మరియు సారు పరిశోధనా అంశాల్లో నిష్ణాతులని తాను ఇప్పటివరకు మూడు అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనడం జరిగిందని నాలుగు జాతీయ సెమినార్లను కండక్ట్ చేయడం జరిగిందని 2010 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా అవార్డు పొందడం జరిగిందని అదేవిధంగా 2017 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డును పొందడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పది సంవత్సరముల సీనియార్టీ కలిగిన ప్రొఫెసర్గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పేరు పొందడం జరిగిందని, తాను పబ్లికేషన్ చేసినటువంటి పేపర్లు దాదాపుగా 40 కి పైచిలుకు మరియు నేషనల్ కాన్ఫరెన్స్ దాదాపు 50 సెమినార్లలో సార్ పాల్గొనడం జరిగిందని ఐ ఎస్ బి ఎన్ పుస్తకాలలో సారు రాసినటువంటి రచనలు దాదాపుగా 20 పబ్లిష్ కావడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఏ వెంకటేశ్వర్లను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వేముల కామేశ్వరరావు సూపరిండెంట్ విజయ్ ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ శెట్టి స్వరూపారాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి హారిక శివ కమలాకర్ మధు వేణు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల మొండి వైఖరికి నిరసనగా ఆర్టీసీ డిపో ముందు సిపిఎం ధర్నా....

భద్రాచలం డిసెంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని ఇటువంటి నిర్ణయాలు ఆర్టీసీ ఆర్.ఎం మరియు భద్రాచలం డిఎం లు తీసుకోవడం సరైనది కాదని, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, భద్రాచలం డిపోలో కార్మికులపై ఆర్టీసీ డిఎం వేధింపులు ఆపాలని, సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా వద్దకు ఆర్టీసీ డి.ఎం తిరుపతిరావు వచ్చి డిసెంబర్ నెల చివరినాటికి రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని, కార్మికుల సమస్యలపై జేఏసీ నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనేక రాష్ట్రాల నుంచిభద్రాచలం వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం దూరం అవుతున్న పరిస్థితి ఏర్పడుతుందని, భద్రాచలం నుండి బి హెచ్ సి ఎల్, కెపిహెచ్బి, చెన్నై, శ్రీశైలం తదితర బస్సులు రద్దు చేయడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు ట్రావెల్స్ వైపు వెళ్లి అధిక భారాన్ని మోయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి తదితర డిపోల నుండి మియాపూర్ వరకు మూడు మస్టర్లతో బస్సులు నడుపుతున్నప్పుడు భద్రాచలం నుంచి నడపడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి అని వారు ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితమే సిపిఎం పట్టణ కమిటీ ఆర్టీసీ భద్రాచలం డిఎంకు వినతిపత్రం సమర్పించినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. కూనవరం విఆర్ పురం సర్వీసులను కూడా తగ్గించడం సరైనది కాదని తక్షణమే ఆ ప్రాంతం వైపు సర్వీసులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ




ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నడపాలి తప్ప కేవలం లాభాలు మాత్రమే చూడకూడదు అని అన్నారు. ముఖ్యమైన ప్రాంతాలకు బస్సులు రద్దు చేయడం వల్ల ప్రైవేటు ట్రావెల్స్ పెరిగాయని ఇది పరోక్షంగా ప్రైవేటు ట్రావెల్స్ కి గులాంగిరి చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ ముందు నిలుపుదల చేసి ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతుంటే చూస్తూ ఎలా ఊకుంటారని ప్రశ్నించారు. కార్మికులకు పని భారం పెంచుతూ కార్మికుల శారీరకంగా మానసికంగా ఒత్తిడికు గురయ్యే పద్ధతుల్లో వ్యవహరించడం సరైనది కాదని, కార్మికులకు అనారోగ్యం సందర్భంలో హాస్పటల్ కు స్వయంగా డిపో మేనేజరు లెటర్ ఇచ్చి పంపవలసిన బాధ్యత ఉందని అది కూడా ఇక్కడ జరగడం లేదని అన్నారు. కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల చట్టాలు అమలు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉన్నతాధికారులు కలిసి పనిచేస్తేనే ఆర్టీసీపురోగతిసాధ్యమవుతుందని, గతంలో భద్రాచలం ఆర్టీసీ డిపోకు అనేక అవార్డులు, రివార్డులు పొందిన చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు యుస్తెల జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, ఎస్ .డి.ఫిరోజ్, ఏ రత్నం, ఏ జేగౌతమి, వై. పూర్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తన పై దాడి చేసిన వాళ్ళ పై జాతీయ మహిళా కమిషన్ లో పిర్యాదు...

## - నాకు న్యాయం జరిగేంతవరకు పోరాటంచేస్తూనే ఉంటానంటున్న చెరుకుపల్లి నాగమణి.

తిరుమలాయ పాలెం డిసెంబర్ 19 నిజం చెప్పుతం న్యూస్ తిరుమలాయపాలెం మండలం ఎదుళ్ల చెరువు గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగమణి తండ్రి యడ్ల.. యేసు.తనని అన్యాయం గా దాడి కి ప్రయత్నం చేసిన వ్యక్తిల పై జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది.వివరాల్లోకి వెళితే....తన తండ్రికి వారసత్వం గా రావాల్సిన భూమికి కొత్త పట్టాదార్ పాసుబుక్కు. కొరకు స్థానిక తహసీల్దార్ కి దరఖాస్తు పెట్టుకొన్నది తన తండ్రి వృద్ధాప్యంలో ఉండడం వలన అతను తహసీల్దార్ కార్యాలయనికి రాలేక నాగమణి తిరుగుతూ ఉన్నది.. తిరుమలాయపాలెం తాహసీల్దార్ స్పందించి మండల సర్వేయర్ ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని రిపోర్ట్ కి ఆదేశించారు సర్వేయర్ భూమి మీదకి వెళ్లగా ఐత. నరేష్. ఐత. వెంకన్న. ఐత. రాజేష్. ఐత.. మహేష్.. చిర్ర నవీన్ అను వారు తనను మానసికం గా వేదిస్తున్నారు అని నా భూమి మీదకి వచ్చి చంపేస్తా%శీ% అని బెదిరింపులకు గురిచేస్తున్నారని జాతీయ మహిళా కమిషన్ ను , జాతీయ ఎస్సీ కమిషన్ను ఆశ్రయించింది.. అసలు ఎం జరిగింది? ఎదుళ్ల చెరువు గ్రామంలో 5/53 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకి అసైన్మెంట్ పట్టా ఇచ్చింది.. ఇందులో ఐత మల్లయ్య కి 0.20 కుంటలుభూమి , ఐత కొమరయ్య కి ఒక ఎకరం భూమి, ఎడ్ల యేసు కి ఒక ఎకరం భూమికి అసైన్మెంట్ ఇచ్చింది.. అట్టి భూమి మొత్తం గుట్టలు గా ఉంటాయి పక్క భూమి వాళ్ళు ఎడ్ల యేసు కి ఐదుగురు కూతుళ్లు కావడం తో కట్నం కింద ఆ భూమిని సమాన వాటాలు గా పంచుకోవాలని యేసు కూతుర్లు నిర్ణయించుకున్నారు.. ఎడ్ల యేసు కి పాత పాసుబుక్ ఉంది ప్రస్తుతం కొత్త పాసుబుక్ కోసం దరఖాస్తు చేసుకొని భూమి కొలతలకి రెవెన్యూ అధికారులు కొలుస్తుండగా పై వ్యక్తులు వచ్చి యేసు కూతురైన నాగమణి పై దాడికి ప్రయత్నించారు. బండ బూతులతో తిడుతూ ఈ భూమి మాది ఈ భూమి జోలికి వస్తే చంపుతాం అని బెదిరించారు.. ఇదంతా రెవెన్యూ అధికారుల ముందే జరిగింది.. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినా కూడా






న్యాయం జరగకపోవడం తో జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది. కాగా మాకు న్యాయం చేకూర్చాలని , మాభూమికి అడ్డువొచ్చే వారిపై చట్టరిత్య తగుచర్య తీసుకొని మాకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నాము.

# అసంక్రమిత వ్యాధుల గురించి పరిశోధన





## - పరిశోధనకు సంబంధించి రికార్డుల పరిశీలన

బోనకల్, డిసెంబర్ 19. నిజం చెపుతా%శీ%:బోనకల్ మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ నుండి డాక్టర్ మొగన్. డాక్టర్ మాలతి జిల్లా వైద్య అధికారి. డాక్టర్ రామారావు పి ఓ ఎన్ సి డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ , హెల్త్ వెల్నెస్ సెంటర్ చిరునోముల, గోవిందపురం లను సందర్శించారు. అసంక్రమిత వ్యాధుల గురించి పరిశోధన నిమిత్తం, పరిశోధనకు సంబంధించి రికార్డుల పరిశీలన చేశారు. ఈ మూడు సెంటర్లలో గల హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల లైన్ లిస్టు, వారి వాడే మందుల జాబితా, నెలనెలా ఫాలోఅప్ చేసిన విధానంను వారు పరిశీలించారు. లైన్ లిస్ట్ మైంటైన్ చేయుటకు గాను తగిన సూచనలు సలహాలు వారు అందించారు. అసంక్రమిత వ్యాధుల బారిన పడ్డ వారి యొక్క నెలవారి బిపి, షుగర్ కంట్రోల్లో ఉంటుందా లేదా అనే దానిపై వారి రీసెర్చ్ ఉండబోతున్నరు. ఈ నేపథ్యంలో గురువారం కొన్ని పీహెచ్సీలు అలాగే ఆ పిహెచ్ సి లో గల సబ్ సెంటర్లను సందర్శించి డేటాను తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ,స్రవంతి మెడికల్ ఆఫీసర్ బోనకల్.శ్రీనివాస్ రావు హెచ్ ఓ,సత్యనారాయణ ఎన్ సి డి హెచ్ ఈ ఓ.మురళీ మోహన్ , రమేష్, జిల్లా ఎన్ సి డి సూపర్వైజర్. ఉదయశ్రీ , నర్సింగ్ ఆఫీసర్రమాదేవి, నర్సింగ్ ఆఫీసర్డాక్టర్ కావ్య . ప్రియాంక ఎం ఎల్ హెచ్. ఏఎన్ఎంలు తిరుపమ్మ .వాణి. మేరీ, ఎల్టీలు యాకూబ్ .నాగరాజు.నాగేశ్వరరావు , డీఈవో పాల్గొన్నారు

# విలేకరిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి..

తిరుమలాయపాలెం డిసెంబర్ 19 నిజం చెప్పుతం న్యూస్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్ద వాగు తండా గ్రామ పంచాయతీ పరిధిలో ముజాహిద్ పురం గ్రామం పుల్లూరు ప్రభాకర్ అనే నేను తిరుమలాయపాలెం ఎస్ఐ గారి మీద నేను వార్త రాయలేదు, డిసెంబర్ 18 తారీకు రెండు ఉసుక ట్రాక్టర్లు కాకరవాయి గ్రామంలో ఒక విలాఖరు పట్టుకున్నాడని,కొంతమంది ముజాహిద్ పురం గ్రామంలో అతని మీద గుర్తుతెలియని వ్యక్తులు, ఒక నలుగురు కలిసి అతని మీద దాడికి పాల్పడ్డారు, వెంటనే పోలీస్ అధికారులకు తెలియపరచగా, హాస్పటల్లో చూపించుకొని వచ్చి ఫిర్యాదు పెట్టామని చెప్పిగా, ప్రస్తుతం హాస్పిటల్లో ఉన్నాను, అధికారులకు చెప్పడం జరిగింది, తిరుమలాయపాలెం మండలం మీడియా మిత్రులకు, ఈరోజు నీ మీద కేసు చేస్తే , రేపు మా మీద కూడా చేస్తారు అధికారులు, అన్నమాట మీకు కూడా తెలుసు నా పేపర్ నిజమైనది , నిజమైన సమాచారం లేనిదే అధికారుల మీద రాసే వాడిని కాదు నేను నిజం పేపర్లో, పనిచేస్తున్నానని మచ్చ తీసుకురాకూడదు మీరు తిరుమలాయపాలెం విలాకర్లకు కొంతమందికి , సొంతంగా పర్సనల్ ప్రాబ్లెమ్ ఉంటే మనిద్దరం కలిసి మాట్లాడుకుందాం మీడియాని అడ్డం పెట్టుకోకూడదు నువ్వైనా నేనైనా, ఒక కానిస్టేబుల్ ఇసుక మాఫియా గురించి రాసినందుకు, వారికి తెలియపరిచారు,ఇసుక మాఫియా వాళ్లకు వారికి ఏ సంబంధం, నిజం రిపోర్టర్ చెప్పింది ఎస్ఐ గారికి సిఐ గారికి తెలియపరిచాడు,ఎస్సై గారికి సిఐ గారికి తెలియకుండా, ఇసుక మాఫియా వారికి ఎందుకు సమాచారం ఇచ్చాడు,అధికారులపై వార్త రాస్తే మీరు మాఫియాకు సపోర్ట్ ఇస్తారా, గుర్తు తెలియని వ్యక్తులు విలాకర్ పై దాడులకు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ...



గండిపేట్, డిసెంబర్ 19 (నిజం చెపుతాం): కార్వాన్ ఉప్పర్ బస్తీ బాలాంజనేయ స్వామి దేవాలయం వద్ద అంబటి క్రాంతి సాగర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వెంకటరమణ గురుస్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పెద్దపులి ఈశ్వర్ భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ కార్వాన్ పరిసర ప్రాంతాలు అంతా మారుమోగాయి. ఈ పూజా కార్యక్రమంలో రాచకొండ గోపి సాగర్ గురుస్వామి, వైద్యనాథ్ గురుస్వామి, ఆనంద్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేసినస్పోర్ట్స్ ఆఫీసర్

భద్రాచలం డిసెంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సీఎం కప్ 20 24 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి, గురువారం రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇవ్వడం జరిగింది.ఈ గెలుపొందిన క్రీడాకారులను స్పోర్ట్స్ ఆఫీసర్ పరావంద రామిరెడ్డి, అభినందించడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 20 24 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధరామిరెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి జిల్లా




కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమలరావు, మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మణుగూరు ఓ. సి 2 ఘటన అత్యంత దురదృష్టకరం





## మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి ఏరియా ఓ సి 2 నందు గురువారం ఉదయం మొదటి షిఫ్ట్ నందు 100 టన్ డంపర్ పల్టీ పడి సింగరేణి కార్మికుడు మూల్ చంద్(60) అనే డంపర్ ఆపరేటర్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం అత్యంత బాధాకరమైన అంశం అని మరో 7 నెలల్లో పదవీ విరమణ పొందే కార్మికుడు అనుకొని సంఘటన వల్ల మృత్యువాత.పడటం దురదృష్టకరమని తెలిపారు..ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకొని వెంటనే స్థానిక సింగరేణి వైద్యశాలకు చేరుకున్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ బాధితుడికి మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ హాస్పిటల్ కు పంపించే క్రమంలో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోవడం బాధాకరమని తెలిపారు..నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలసాధనలో రక్షణకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇచ్చే మణుగూరు ఏరియాలో అనుకోకుండా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పై యాజమాన్యం మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. మృతుడి కుటుంబానికి టి బి జి కె యస్ అండగా నిలుస్తుందని కార్మిక కుటుంబానికి సింగరేణి సంస్థ నుంచి చెల్లించవలసిన మొత్తాలను వారి కుటుంబ సభ్యులకు త్వరితగతిన అందించాలని మృతుడి కుటుంబాల్లో అర్హులైన వారికి వెంటనే వారు కోరిన చోట వారి విద్యారతను తగ్గట్టుగా ఉద్యోగ అవకాశం కల్పించాలని తెలిపారు.. సంస్థ సి యం డి బలరాం ప్రవేశపెట్టిన కోటి రూపాయల ప్రమాద బీమా ను బ్యాంకర్లతో మాట్లాడి మృతుడి కుటుంబానికి అందించేలా యాజమాన్యం దృష్టి సారించాలని సూచించారు 2024బి25 అర్థిక సంవత్సర చివరిలో అనుకోకుండా ఇలాంటి దురదృష్టకరమైన సంఘటన చోటు చేసుకొని కార్మికుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమైన అంశం అని ఏది ఏమైనా ఏరియాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం జరుగకుండా సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. మూల్ చంద్ పవిత్రమైన ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుని ఆయన ప్రార్థించారు

# 'జమిలి' నిరంకుశం...

అన్నివైపుల నుండి వ్యతిరేకత వస్తున్నా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద జమిలి (రాజ్యాంగ సవరణ) బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపంపైన, సమాఖ్యవాదంపైన దాడిగా దీనిని అభివర్ణించడం సరైనదే! రాష్ట్ర అసెంబ్లీ పదవీ కాలాన్ని కేంద్ర పదవీ కాలంలోకి మార్చడం రాజ్యాంగానికి ద్రోహం చేయడమేనని విమర్శించాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, అలాగే లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ విషయమై ఓటింగ్ కోరగా 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పించడానికి మద్దతు ఇవ్వగా 198 మంది సభ్యులు వ్యతిరేకించారు. బిల్లు అంతిమంగా నెగ్గడానికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. కానీ ఆ పరిస్థితి లేకపోయినా మోడీ ప్రభుత్వం బిల్లును బుల్డోజ్ చేయడం నిరంకుశ పోకడలకు నిదర్శనం. ఏమైనప్పటికీ ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపక తప్పలేదు.సమగ్ర అధ్యయనం, విస్తృత చర్చల తర్వాతే బిల్లు తీసుకొచ్చామని, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని మంత్రి మేఘ్వాల్ లోక్‌సభకు సుతిమెత్తగా వివరించారు. కానీ, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే భావన రాజ్యాంగంలోని ఫెడరలిజంతో సహా దాని మౌలిక స్వరూపానికి విరుద్ధం. 'బిల్లులోని నిబంధనలు శాసన వ్యవస్థ అధికార పరిధిని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. లోక్‌సభ పదవీకాలం ప్రకారం శాసన సభల పదవీకాలం నిర్ణయించబడదు. చట్టసభలు విడివిడిగా ఉంటాయి. ఈ బిల్లుతో అధిక కేంద్రీకరణ అమలులోకి వస్తుంది. సభల కాలవ్యవధి, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే అధికారాలను ఎన్నికల కమిషన్‌కే వదిలేస్తున్నారు. అలా అయితే ఒక వ్యక్తి కోరిక నెరవేర్చడం కోసమే ఈ బిల్లులను పెట్టినట్లు ఉంటుంది' అన్న ప్రతిపక్ష ఎంపీల విమర్శ అక్షర సత్యం. ఈ బిల్లుతో దేశ గణతంత్ర రాజ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ%ఔ% రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవని, కానీ ఈ బిల్లుతో ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందికి వెళ్లిపోతాయన్న సిపిఎం ఎంపి అమ్రా రామ్ ఆందోళన ఈ దేశంలోని ప్రజాస్వామ్య ప్రియులందరిదీను. దేశంలో ఒక్కో రాష్ట్రం ఒక్కో రకమైన భాష, తమదైన అధికార వికేంద్రీకరణ కలిగి ఉన్నాయి. వాటిపై రాష్ట్రాలకు గల హక్కును కేంద్రం ఎలా లాక్కొంటుంది? కానీ ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రాంతీయ పార్టీలు మూడూ ఈ బిల్లును సమర్థించడం ఆత్మహత్యా సదృశం. జమిలి ఎన్నికల వల్ల ఎన్నికల వ్యయం తగ్గుతుందన్న మాట సర్వాబద్ధం. మోడీ సర్కారుకు ఊపిరి పోస్తూ ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న జెడియు నుంచి ఎవరూ బిల్లుకు మద్దతుగా మాట్లాడకపోవడం గమనార్హం.ప్రస్తుతానికి పక్కన పెట్టినా పంచాయతీలు, స్థానిక సంస్థల ప్రాథమిక సూత్రమైన వికేంద్రీకరణ స్ఫూర్తికే పూర్తి విరుద్ధమైనది. కీలకమైన 'స్థానికత' మాయమవుతుంది కదా! గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అవగాహనకే ఇది విఘాతం. గత 75 ఏళ్లలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో, పార్లమెంట్, శాసనసభలు ఎలా ఏర్పడ్డాయో మనం చూశాం. స్థానిక సంస్థలకు, వాటికి నిధులు, విధులు, అధికారాల కల్పనకూ సాగిన ఉద్యమాలు, చేసిన పాలనా సంస్కరణలు చరిత్రలో చాలా ఉన్నాయి. వాటన్నిటికీ పాతర వేసే ఈ జమిలి ఎన్నికల ప్రతిపాదనతో దేశంలో కేంద్రీకృత నిరంకుశ రాజకీయ వ్యవస్థ నెలకొంటుంది. అది ఏక పార్టీ పాలనకూ ఆ తరువాత ఏక వ్యక్తి నియంతృత్వానికి దారి తీసే ప్రమాదం వస్తుంది. నిరంకుశమైన జమిలి ఎన్నికల ప్రతిపాదనను అన్ని ప్రజాస్వామ్య సంస్థలు, యావత్ దేశ పౌరులు ఐక్యంగా వ్యతిరేకించాలి. భారత రాజ్యాంగాన్ని, దేశంలో ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకోవాలి.

# అమిత్ షాను అరెస్టు చేసిబర్తరఫ్ చేయాలి.లేదంటే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు...

## - టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా

భద్రాచలం డిసెంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాసిన రాజ్యాంగం వల్లనే అమిత్ షా కేంద్ర హెూంమంత్రిపదవినిఅనుభవిస్తున్నారు.అంబేద్కర్,భారత రాజ్యగం ద్వారా పెట్టిన భిక్షతోనే.మంత్రి దవులుఅనుభవిస్తూ.అంబేద్కర్ ని అవమానించడం ఆయన ఆత్మ సాక్షిగా చేసిన ద్రోహమే.సాక్షాత్తు రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం రాజ్యాంగ విరుద్ధమే.నిరీక్షణ నిరక్షరాశులకు కూడా అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగ నిర్మాత అని సుపరిచితమే.కానీ కేంద్ర హెూం మంత్రి స్థాయిలో ఉండి అంబేద్కర్ ని అనాలోచితంగా.అర్ధరహిత వ్యాఖ్యలు చేసిన హెూంమంత్రి అమిత్ షా పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి.అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి.దళితుల ఐకాన్ అంబేద్కర్ పై ప్రధాని నరేంద్రమోడీకి విశ్వాసం ఉంటే అమిత్ షాని మంత్రి వర్గం నుంచి తొలగించాలి.అమిత్ షా.. వెంటనే భారత దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. ప్రధాని మోడి..అమిత్ షాని మంత్రి పదవి నుంచి తొలగించ పోతే భారత దేశ ప్రజలు వీధుల్లోకి వచ్చి.మీ సీట్లు చి%శీ%పండం ఖాయం.అమిత్ షాకు కేబినెట్‌లో కొనసాగే హక్కు లేదు.. ఆయన్ను బర్తరఫ్ చేయాలి, అలా అయితేనే ప్రజలు శాంతియుతంగా ఉంటారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోసం ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉంటారు.

# అంబేద్కర్ ను అవమానించడం రాహుల్ గాంధీ పై భౌతిక దాడి చేయడం అత్యంత హేయమైన చర్య

## - అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలి.
## - బిజెపి ఎంపీలు ప్రజా ప్రతినిధులా? వీధి రౌడీలా? అని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ప్రశ్న



బోనకల్. డిసెంబర్ 19. నిజం చెపుతాం:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ డిమాండ్ చేశారు.అంబేద్కర్ ని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుత మార్గంలో నిరసన తెలిపిన క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ ని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం ముమ్మాటికి సహించని చర్యని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ సిద్ధమని చెప్పడం కానీ సగటు అంబేద్కర్ వాదికి ధైర్యాన్నిచ్చే అంశమని. ఒంటెద్దు పోకడతో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఇది ముమ్మాటికి దేశ ప్రజలను అవమానించడమే అని అమిత్ షా నిరంకుశతత్వాని వీడి హుందాతనంగా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజలందరూ పురవీధుల్లో బహిరంగ నిరసనకు తెలియజేస్తామని హెచ్చరించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

## - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, డిశంబర్ 19: అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూత కార్యవర్గం ఎన్నిక జరిగింది.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జీవితకాల చందాదారులతో సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు రక్తదానం చేయడం పై అవగాహన కల్పించాలని సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులకు అవగాహన కల్పించడం రక్తహీనతతో బాధపడే బాలబాలికలకు గుర్తించి బలమైన పోషకాహారం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే విపత్తు సంభవించిన సందర్భాలలో రెడ్ క్రాస్ తరఫున సేవలందించాలని జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని రక్తదాన శిబిరాలు,జీవితకాల చందాదారులను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1000 మందికి తగ్గకుండా జీవితకాల చందదారులుగా చేర్పించాలన్నారు.వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రక్తపు నిలువలను మరింతగా పెంచాలని సూచించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ లో రెడ్ క్రాస్ శాఖను నిర్వహించేందుకు ఐటిడిఏ పివోలకు ఆదేశించారు. చింతూరు సమీపంలో ఉన్న రెడ్ క్రాస్ భవనాన్ని మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జనరిక్ మెడిసిన్ షాపులను నిర్వహించేందుకు అనుమతి ఇస్తామన్నారు. వరద ప్రాంతాలు,అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జనవరి 15లోగా ప్రజాప్రస్థాన వాహనాన్ని కొనుగోలు చేస్తామన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించడానికి ఆమోదించారు. విరాళాలతో నిధులను సేకరించి సిబ్బందికి జీతాలకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వ్యాపారులు ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్ సొసైటీ కి సహకరించాలని కోరారు.అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా అధ్యక్షులుగాను, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ చైర్మన్ గాను, ఎస్ గంగరాజు వైస్ చైర్మన్ గాను, జి గౌరీ శంకర్ కార్యదర్శి గాను, పి సూర్యారావు కోశాధికారిగా ఏకాగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా వి జయలక్ష్మి, ఎం గంగాభవాని, ఎస్ సంజీవరావు, టి ప్రసాద్ నాయుడు, వారిలో సిహెచ్ సింహాచలం,



జి సుబ్రహ్మణ్యం, డి ఆర్ టి పట్నాయక్, శ్రీనివాస్ ఆనంద్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో, డి సి హెచ్ ఓ డాక్టర్ కృష్ణారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ వి. లోహితాస్, జిసిసి కో-ఆపరేటివ్ నెంబర్ బొర్రా నాగరాజు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి...

గండిపేట్, డిసెంబర్ 19 (నిజం చెపుతాం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని నిరసిస్తూ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వి. హనుమంతరావు, ఏం. అరవింద్ కుమార్ యాదవ్ షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. సత్యనారాయణ, అనిల్ భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అవినీతి పార్టీ గా మారిందని వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆయన ఆరోపించారు.

# మొబైల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేయండి...

## - జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిసెంబరు 19 : సెల్ టవర్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఐటిడిఏ పి. ఓలు, సబ్ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, జియో, ఎయిర్ టెల్, బి. ఎస్. ఎన్. ఎల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి సమగ్రమైన సర్వే చేసి జిల్లా స్థాయి కమిటీలో చర్చించి అనుమతులు జారీ చేస్తామన్నారు. జి. మాడుగుల, పెదబయలు, అనంతగిరి, ముంచంగిపుట్టు మండలాల్లో సమస్యలను పరిష్కరించి సెల్ టవర్లు నిర్మించాలని సూచించారు. కొయ్యూరు మండలం వెలగలపాలెం గ్రామంలో జియో టవర్ నిర్మాణానికి సంబంధి భూ యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని చెప్పారు. 139 ఎయిర్ టెల్ టవర్లకు 136 టవర్లు రేడియేషన్ అందిస్తున్నాయన్నారు. మిగిలినవి త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. బి. ఎస్. ఎన్. ఎల్ 395 టవర్లలో 302 టవర్లు పూర్తి చేసారని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని బి ఎస్ ఎన్ ఎల్ అధికారులను ఆదేశించారు. రంపచోడవరం డివిజన్ పరిదిలో 364 టవర్లకు 207 టవర్లకు రేడియేషన్ అందిస్తున్నాయని మిగిలిన 157 టవర్లు మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



సైట్లు ఎట్టి పరిస్థితిలో రద్దు చేయడానికి అవకాశం లేదన్నారు. నిర్దేశించిన ప్రతి సైటులోను సెల్ టవర్లను పూర్తి చేయాలని అన్నారు. సెల్ టవర్లకు కేటాయించిన భూములను సర్వే పూర్తి చేయడానికి బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. జియో 71,బి ఎస్ ఎన్ ఎల్ 130 టవర్లకు కేటాయించిన భూములు సర్వే వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పర్వువల్లా చింతూరు పి ఓ అపూర్వ భరత్, జియో, ఎయిర్టెల్,బి. ఎస్. ఎన్. ఎల్. అధికారులు తదితరులు పాల్గొన్నారు.